తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
21 ఆగష్టు 2026
పేజీలు : 8



## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నిజాంసాగర్ । ఆగస్టు 20 జనంసాక్షి




భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని నాయకులు కొనియాడారు. యువతే దేశ భవిష్యత్తు అని విశ్వసించి, దేశ ప్రగతికి ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.
అనంతరం సద్భావన దివస్ ప్రతిజ్ఞ చేశారు. కుల, మత, ప్రాంత, భాష భేదాలకు అతీతంగా జాతీయ ఐక్యత, సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.
తదుపరి నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితం కావడమే ఆయనకు నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సైదాపూర్ ఆగస్టు 20 (జనం సాక్షి)

వే-సైదాపూర్ పాత బస్టాండ్ ఆవరణ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత సాంకేతిక టెలి కమ్యూనికేషన్ విద్య యువత రంగంలో గ్రామీణ అభివృద్ధి పరిపాలన రంగంలో ప్రధాని గా ఎన్నో సంస్కరణలు చేపట్టారని, ఐటీ రంగానికి దేశంలో పునాది వేసిన గొప్ప నాయకుడని, దేశ భవిష్యత్తు యువత 61వ రాజ్యాంగంలో సవరణ ద్వారా ఓటు 21 సంవత్సరం నుంచి 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలకమైన పాత్ర కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గారని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనం అందించే నిజమైన నివాళని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ గారు, జిల్లా సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, మిట్టపల్లి కిష్టయ్య, మండలంలోని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ ఎస్సీ సెల్, ఎస్టీసెల్, బీసీసెల్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్ అధ్యక్షులు, , పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ

కమాన్‌పూర్, ఆగస్టు 20, ( జనంసాక్షి ) :
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశ అభివృద్ధికి, ఆధునిక సాంకేతిక రంగం అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రంగు సత్యనారాయణ గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, బొంగోని సదయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ లు శేవ్వా శంకరయ్య,పిల్లి చంద్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెన్ రెడ్డి కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, మహమ్మద్ యూసుఫ్ (లల్లు)ఉప సర్పంచ్ రాజమహేందర్, నగునూరి సర్వయ్య గౌడ్, చిగురు రవీందర్, ఇనగంటి శ్రావణ్ కుమార్ చాట్ల గట్టయ్య,మేడగొని విజయ్, చాట్ల రాయమల్లు, కాడిపల్లి సుమన్, కోలేటి సురేష్, కొంతం శ్రీనివాస్, పచ్చునూరి రాజకుమార్, బోనాల పవన్, వెంగళి రాజయ్య,గర్రెపల్లి వెంకన్న, దాసరి రామస్వామి, మల్యాల చిన్న తిరుపతి, బత్తిని శ్రీనివాస్, బొంగుని వీరయ్య, బంగారి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మక్కాన్..

గోదావరిఖని, జనంసాక్షి :
ఎన్టీపీసీ-రామగుండం సీఎస్ఆర్ సౌజన్యంతో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఎన్టీపీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎంఎస్ రాజ్‌ఠాగూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు సైకిళ్లను సద్వినియోగం చేసుకుని తమ విద్యా భ్యాసాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల విద్యాభి వృద్ధికి సహకరిస్తున్న ఎన్టీపీసీ-రామగుండం సీఎస్ఆర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ మహం కాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,సంబంధిత అధికారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి : తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి, ఆగష్టు 20, ( జనంసాక్షి ) :



భారతమాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలుగురువారం రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని పెట్రోల్ పంప్ వద్ద ఉన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో అత్యంత ఘనంగా జరిగాయి. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి తిరుపతి యాదవ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కరీంనగర్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 20 (జనంసాక్షి) :
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతన కార్యవర్గం ఎన్నికైంది. మొత్తం 34 మంది ప్రతినిధుల నుంచి 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా ఎ. సతీష్ పీసీ 3108 ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా బి. శ్రీనివాస్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బి. వంశీకృష్ణ, ఎస్ఐ ఆఫ్ పోలీస్ ఎన్నికయ్యారు. సెక్రటరీగా సీహెచ్. నర్సింహారావు, ఎస్ఐ, జాయింట్ సెక్రటరీగా ఎ. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ 2166, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జె. ఓదయ్య, పీసీ 3514, ట్రెజరర్‌గా ఆర్. చంద్ర మౌళి పీసీ 1834 ఎన్నికయ్యారు.యూనిట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎం. ప్రవీణ్ రెడ్డి (ఏఆర్ పీసీ 2868), వి. మల్లేశం (ఏఆర్ హెచ్ సి 2612), బి. శ్రీధర్ (పీసీ 3302),

మిగతా 13లో

## రైతుల కోరిక మేరకు నిజాంసాగర్ నీళ్లు విడుదల

నిజాంసాగర్, ఆగస్టు 20 జనంసాక్షి



ఖరీఫ్ పంట సాగుకు అవసరమైన సాగునీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు.ప్రాజెక్టును సందర్శించిన ఆయన అధికారులతో నీటి నిల్వ వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం నిజాంసాగర్‌లో 1400.84 అడుగుల నీటిమట్టంతో 12.284 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని డీఈ ప్రవీణ్ తెలిపారు. ఇప్పటికే వరి నాట్లు వేసుకున్న ఆయకట్టు రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సాగునీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పోచారం వెల్లడించారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. సాగునీటి విడుదలకు నిర్ణయం తీసుకున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నాన్-కమాండింగ్ ఏరియాలకు సాగునీరు అందించేందుకు సిద్ధాపూర్ రిజర్వాయర్ రివైజ్డ్ శాంక్షన్‌కు అంగీకారం తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బాన్సువాడ, నిజాంసాగర్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## టీబి ముక్త భారత్ పై స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగష్టు 20 జనంసాక్షి :
జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రత్యేక అధికారులకు టిబి ముక్తభారత్ అభియాన్ పై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ భవిష్ మిశ్రా , అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు , పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పోషకాహార పారితోషము (డిబిటి) ను జనవరి నుండి జూన్ వరకు మంజూరైన నిధులను 100% పూర్తి చేయాలన్నారు, జిల్లాలో ఇప్పటివరకు కేవలం 47% మాత్రమే పూర్తి చేసినందున మిగతాది త్వరలోనే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా 126 క్షయ వ్యాధిగ్రస్తులకు ఆధార్ లింకు బ్యాంక్ అకౌంట్

మిగతా 12లో

## విద్యార్థులకు షూస్ బ్యాగుల పంపిణీ



**ముత్తారం ఆగస్టు 20(జనంసాక్షి):** ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు షూస్,బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి.శ్రీధర్ పాల్గొని విద్యార్థులకు షూస్, బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా చదువుపై మరింత ఆసక్తి పెంపొందించవచ్చన్నారు.విద్యార్థులు ప్రభుత్వం, కళాశాల అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, లైబ్రేరియన్,నాన్‌టీచింగ్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ షూల పంపిణీ



**ముత్తారం ఆగస్టు 20(జనంసాక్షి):** విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫామ్,షూలను పీఎం శ్రీ పారుపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సదానందం ఆధ్వర్యంలో గురువారంనిర్వహించిన కార్యక్రమానికి స్థానిక గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ పాల్గొని విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చొప్పరి సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత,నాణ్యమైన విద్యా అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.త్వరలోనే విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకుడు కారుపాకల శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై గుంత ప్రమాదాలకు ఆహ్వానం



**ముత్తారం ఆగస్టు 20(జనంసాక్షి):** ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ శివారులో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతోంది. రహదారిపై గుంత ఏర్పడటంతో వాహన దారులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ముఖ్యంగా రాత్రివేళల్లో గుంత కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాద సూచికగా గుంత వద్ద ఎర్ర జెండాను ఏర్పాటు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు .సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతను వెంటనే పూడ్చి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**గన్నేరువరం, ఆగస్టు 20 (జనంసాక్షి):** భారత్‌లో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, దేశ ప్రగతికి దిశానిర్దేశం చేసిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ కొనియాడారు.గురువారం గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బొడ్డు సునీల్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని తెలిపారు. యువతకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, ఆధునిక సాంకేతికతను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, దేశాన్ని ఆధునిక, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈకార్య క్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కటకం తిరుపతి,ఖాసీంపేట గ్రామ సర్పంచ్ కర్నే చంద్రయ్య, చీమలకుంటపల్లి సర్పంచ్ జంగిటి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు చిట్కూరి అనంతరెడ్డి,కొమ్మెర రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, మండల నాయకులు మార్గం మల్లేశం, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర మల్లేశం గౌడ్, నాగపురి శంకర్ గౌడ్, సంగు వేణు, కల్లెం మల్లారెడ్డి, దొగ్గల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పాలన మారినా గ్రామ పరిస్థితి మారదు

**ముత్తారం ఆగస్టు 20(జనంసాక్షి):** ప్రభుత్వాలు మారుతున్నా గ్రామాల పరిస్థితుల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా గ్రామంలోని డ్రైనేజీల్లో సంవత్సరాల తరబడి చెత్త, చెదారం పేరుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.వర్షాకాలం ప్రారంభం కావడంతో డ్రైనేజీలు సరిగా శుభ్రం కాకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోతోందని, దీంతో దోమల బెడద పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యల భయంతో జీవించాల్సి వస్తోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.ఏళ్లుగా ఇదే సమస్య



కొనసాగుతున్నా శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు విఫలమవుతున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయడంతో పాటు మురుగునీరు



నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరుతున్నారు

# హామీలు అమలు చేయకుండా మోసం

**ముత్తారం ఆగస్టు 20(జనంసాక్షి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ ముత్తారం మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి ఆరోపించారు.మహిళలను కోటీశ్వరులను చేస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి..గతంలో పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచిన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించి వారికి అండగా నిలిచారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి,ఇప్పుడు ఆ హామీని విస్మరించారని మండిపడ్డారు.రైతులకు రైతుబంధు కింద ఎకరాకు రూ.12 వేలు,రైతుబీమా ,మహిళలకు నెలకు రూ.2,500, స్కూటీలు ,యువతకు నిరుద్యోగ భృతి వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కౌలు రైతులకు రైతుభరోసా,వృద్ధులు,వితంతువులకు రూ.4 వేల పింఛన్,దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్



ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పక్కన పెట్టారని ఆరోపించారు .దరఖాస్తులు తీసుకుని.. దిక్కుతోచ ేకుండా వదిలారు రాజీవ్ యువ వికాసం పథకంలో యువత నుంచి దరఖాస్తులు స్వీకరించి వారిని దిక్కుతోచని స్థితిలోకి నెట్టారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల ముందు హామీలతో ప్రజలను ఆకట్టుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వాటి అమలును పట్టించుకోవడం లేదన్నారు.హామీలను అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డి మోసగాడని, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్‌బాబు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవా చేశారు.వెంటనే నిధులు మంజూరు చేయాలి మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పడం సిగ్గుచేటని కిషన్‌రెడ్డి అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగి ంచాలని డిమాండ్ చేశారు.అర్హులైన లబ్ధిదారులకు పెండింగ్ నిధులను వెంటనే మంజూరు చేసి చెక్కులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**ముస్తాబాద్ ఆగస్టు 20 (జనం సాక్షి)**స్వర్గీయ మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు ఈ సందర్భంగా అధ్యక్షులు గజ్జెల రాజు మాట్లాడుతూభారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు ఎన్నో అవకాశాలను కల్పించారు.కేవలం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలకమైన పాత్ర కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గారు.భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో ఆయన సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు.నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు ఎంతో కీలకమైనవి .అదేవిధంగా గ్రామీణ భారత అభివృద్ధికి రాజీవ్ గాంధీ గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు.గ్రామ పంచాయతీలకు మరిన్ని అధికారాలు, నిధులు అందించడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణలకు ఆయన ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రయత్నాలు స్థానిక సంస్థలకు ప్రజాస్వామ్య బలాన్ని చేకూర్చాయి.గామీణ ప్రాంతాల అభివృద్ధి, యువతకు అవకాశాలు, సాంకేతిక పురోగతి, బలమైన ప్రజాస్వామ్యం ఇవన్నీ రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనాలు .రాజీవ్ గాంధీ గారి ఆలోచనలు, ఆశయాలు, ఆచరణలను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, యువత భవిష్యత్తు కోసం, గ్రామీణాభివృద్ధి కోసం నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోంది.రాజీవ్ గాంధీ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనం అందించే నిజమైన నివాళి.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లా బాల్రెడ్డి మాజీ ఎంపిటిసి గుండెలి శ్రీనివాస్ ఆరుట్ల మహేష్,ఆత్మ డైరెక్టర్లు కొండల్ రెడ్డి,టి శ్రీనివాస్,బీసీ సెల్ ఆగుళ్ల రాజేశం,ఉచ్చిడి బాల్రెడ్డి,ఎంఎ సెల్ కాంపల్లి శ్రీనివాస్,కొప్పు రమేష్, వేముల సత్యం, మిరుదొడ్డి భాను,రంజాన్ నరేష్,ధీటి నర్సింలు, కర్ణాకర్, గూడెం బాలయ్య, ఆంజనేయులు, షాదుల్ పాప,బాలసాని శ్రీనివాస్, ఏర్దండి సంతోష్, తదితరులు ఉన్నారు.



# ముత్తారం రైతు వేదికలో రైతులకు అవగాహన శిక్షణ

**ముత్తారం,ఆగస్టు 20(జనంసాక్షి):** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి అనూష సూచించారు. ఆత్మ (యూపీయా) ఆధ్వర్యంలో ముత్తారం రైతు వేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమంతోపాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తులపై డెమాన్‌స్ట్రేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు నానో ఫెర్టిలైజర్స్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు.తక్కువ మోతాదులోనే సమర్థవంతమైన ఫలితాలను అందించే నానో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పంటలలో భూసారాన్ని కాపాడేందుకు,రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు బయో ఫెర్టిలైజర్స్ ప్రాధాన్యతను వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించే విధానాలను రైతులకు తెలియజేశారు.వరి సాగులో సన్న రకాల ఎంపిక, వాటి ప్రత్యేకతలు,పంటను ఆశించే వివిధ తెగుళ్లు,పురుగులను గుర్తించడం,నివారణ చర్యలు తదితర అంశాలపై సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు.రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ సాగు ఖర్చులను తగ్గించుకోవాలని అధికారులు సూచించారు.కార్యక్రమంలో భాగంగా రైతులకు 100 శాతం సబ్సిడీపై నానో యూరియాను పంపిణీ చేశారు. నానో యూరియాను సిఫారసు చేసిన మోతాదులో,సరైన సమయంలో వినియోగించడం ద్వారా పంటల ఎదుగుదలను మెరుగుపంచుకోవచ్చని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ముత్తారం గ్రామ సర్పంచ్ సుదాడి రవీందర్‌రావు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.రైతులు వ్యవసాయ శాఖ అందిస్తున్న శిక్షణ,సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు




# మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24న మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

,ఎల్లారెడ్డి **ఆగస్టు 20జనం సాక్షి** (ఎల్లారెడ్డి) ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు గండిమాసానిపేటలో నిరుద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లను అందజేసి రిజిస్ట్రేషన్ చేయించారు.జాబ్ మేళాలో 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని,5,000కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. గత 10 సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో జాబ్ మేళాలను నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. గతంలో కామారెడ్డిలో తొలిసారిగా నిర్వహించిన టాటా జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించిందని గుర్తుచేశారు.ఒక ఇంట్లో ఒకరికి ఉద్యోగం వస్తే.. ఆ కుటుంబం మూడు పూటలా కడుపునిండా భోజనం చేస్తుంది" అనే నినాదంతో నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్నామని మదన్ మోహన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారువార్డు కౌన్సిలర్ అట్కరి చంద్రయ్య, కోప్షన్మెం బర్ అబ్దుల్ వహీద్, గ్రామ అధ్యక్షులు తలారి సతీష్, మాజీ సర్పంచ్ వెంకటేశం, మాజీ సొసైటీ చైర్మన్ అబ్దుల్ ముకీద్, నాయకులు నారాయణ, శివరాములు, కుచులకంటి శంకర్, పుట్ల రాములు, కృష్ణ, బాల్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు



## యూరియా బుక్ కాక రైతుల ఇబ్బందులు

**ముస్తాబాద్ ఆగస్టు 20( జనం సాక్షి)**(గ్రామాల్లోని క రైతులకు టచ్ ఫోన్లు లేకపోవడం, ఒక వేళ ఉన్నా వాటిని ఆపరేట్ చేయలేక ఇతరులపై ఆధారపడడం వంటి కారణాలతో యూరియా బుక్ చేసుకోలేక పోతున్నారని చీకోడ్ సర్పంచ్ బొమ్మేన అంజనేయులు ఆవేదన వ్యక్తం చేసారు.యాప్‌లో పెట్టిన యూరియా నిమిషాల్లోనే ఖాళీ చూపించి. బుకింగ్ ప్రారంభించిన రెండు, మూడు నిమిషాల్లోనే స్టాక్ అయిపోయినట్టు చూపిస్తుంది అని . అంతట ఇదే పరిస్థితి నెలకొన్నది అని ఆరోపించారు. యాప్ లో ఎప్పుడు నో స్టాక్ బోర్డు లే చూపెడుతున్నాయి అని రైతుల కు ఉదయం 6గంటలకు యూరియా బుక్ కాకపోతే మళ్ళీ మధ్యాహ్నం 3గంటల వరకు వేచి చూడాల్సిందే అన్నారు. అప్పటికి బుక్ కాకపోతే మరుసటి రోజు వరకు వేచి చూడాల్సిందే అన్నారు.ఇన్ని ఇబ్బందుల మధ్య యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు పాత పద్ధతిలోనే యూరియా అందించాలని కోరారు

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**ముత్తారం ఆగస్టు 20(జనంసాక్షి):** ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. యువతకు ప్రాధాన్యం కల్పిస్తూ దేశాన్ని ఆధునికత వైపు నడిపించేందుకు ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాపెల్లి రాజయ్య, కొట్టే అన్నపూర్ణ–ఉపేందర్,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,ముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు కోల విజయ్,ఉప సర్పంచులు సింగనవేన సదయ్య,కలవెన సమ్మక్క–చేరాలు,వార్డు సభ్యుడు గుట్ల ఓంకార్ తోపాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ గ్రామంలో లబ్ధిదారులకు కార్డుల పంపిణీ



**ముస్తాబాద్ ఆగస్టు 20( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా మండలం పోతుగల్ గ్రామంలో 1,874 మందిలబ్ధిదారులకుప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలిసి కార్డులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమం పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి గారి చేతుల మీదుగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ. పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారదర్శకమైన సేవల కోసమే ప్రభుత్వం వీటిని అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, వార్డు మెంబర్ జాంగా రాజు, గల్ఫ్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, మామిళ్ల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టి



**మేడిపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి):**ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని మండల విద్యాధికారి ఆకుల లక్ష్మినర్సయ్య సూచించారు. విద్యార్థులకు పఠనం, రాయడం, గణితంపై ప్రాథమిక అవగాహన కల్పించడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచేందుకు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన బోధనా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు త్రిలోచనరెడ్డి,సెక్రటరీ సురేందర్,ఉపాధ్యాయులు, సంబంధిత విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కలికోట సూరమ్మ ప్రాజెక్టును సందర్శించిన బీఎస్పీ నాయకులు



**రుద్రంగి ఆగస్టు 20 (జనం సాక్షి)**రుద్రంగి మండలంలోని కలికోట సూరమ్మ ప్రాజెక్టును బహుజన సమాజ్ పార్టీ నాయకులు బుధవారం సందర్శించారు.ప్రాజెక్టు నిర్మాణ పనులను, నిర్వాసితుల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూరమ్మ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం లేదా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.చట్టబద్ధంగా వారికి రావాల్సిన బెనిఫిట్స్ ను వెంటనే మంజూరు చేయాలన్నారు.ఇంకా చాలా కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని,వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పనులు వేగంగా జరగడం లేదని, పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. లేని పక్షంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్, రుద్రంగి మండల అధ్యక్షుడు దయ్యాల ఉదయ్, మండల ఉపాధ్యక్షుడు ఏనుగందుల సతీష్, రుద్రంగి గ్రామ ప్రధాన కార్యదర్శి లింగాల రవీందర్, గ్రామ కోశాధికారి లింగంపెల్లి సుదర్శన్, సీనియర్ నాయకులు కదాసు మహేందర్, మండల సలహాదారు కదాసు అనిల్, కట్కూరి హనోక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు

**ముత్తారం ఆగస్టు 20(జనంసాక్షి):** మండలంలోని ఖమ్మంపల్లి,పారుపల్లి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పలువురి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ,ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం పరామర్శించారు.ఐటీ, పరిశ్రమలు ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆయా కుటుంబాలను సందర్శించినట్లు తెలిపారు.ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది రాజనమ్మయ్య,పోషయ్య, లక్ష్మయ్యల తల్లి పెద్ది లక్ష్మీ, అలాగే అల్లం రాజయ్య,శంకర్‌ల తల్లి అల్లం లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి ఇళ్లకు వెళ్లిన చొప్పరి సదానందం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా పారుపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు బోడ బాబు తండ్రి బోడ



సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబాన్ని కూడా చొప్పరి సదానందం పరామర్శించారు.మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాల్లో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి ,గ్రామశాఖ అధ్యక్షుడు పర్శ ఓదెలు, ఏఎంసీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య, హమాలీ సంఘం పెద్దమనిషి లశెట్టి వెంకటేశం,సర్పంచ్ చొప్పరి సంపత్,జిల్లా జనరల్ సెక్రెటరీ అంబటి చంద్రమౌళి , కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీక శంకర్, ముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు కోల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపేట పెద్ద చెరువు కుడి కాలువ మరమ్మతులు ఎప్పుడో

**గంభీరావుపేట, ఆగస్టు 20, జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని పెద్ద చెరువు ప్రధాన కుడి కాలువ (కట్ట కాలువ)కు ప్రమాదం పొంచి ఉన్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వర్షాకాలంలో కాలువ తెగిపోవడంతో సుమారు 100 ఎకరాల పంట నష్టం జరిగినప్పటికీ అధికారులు పరిశీలించి వెళ్లారే తప్ప ఇప్పటివరకు పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ కాలువ ద్వారానే మల్లారెడ్డిపేట పెద్ద చెరువులోకి నీరు చేరుతుందని, తద్వారా గ్రామ ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందుతోందని వారు తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన కాలువకు గతంలో నష్టం జరిగినా మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ సి. కోటి మహేష్ యాదవ్ మల్లారెడ్డిపేట సర్పంచ్ సి. కోటి మహేష్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామానికి సాగునీరు, తాగునీరు అందించడంలో పెద్ద చెరువు కుడి కాలువ ఎంతో కీలకమైందన్నారు. కాలువకు గతంలో నష్టం జరిగినప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయకపోవడం ఆందోళనకరమన్నారు.వర్షాలుముమ్మరమయ్యేలోపు ఇరిగేషన్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. రైతుల భద్రతతో పాటు సాగునీరు వృథా కాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మళ్లీ టెండర్లు పిలుస్తాం: ఇరిగేషన్ అధికారి



రాధికఇరిగేషన్ అధికారి రాధిక వివరణ ఇస్తూ.. కాలువ మరమ్మతులకు గతంలోనే టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు చేపట్టలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం మళ్లీ టెండర్లు పిలిచి మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.శాశ్వత మరమ్మతులు చేపట్టాలని రైతుల డిమాండ్ వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు ఇకనైనా కాలయాపన చేయకుండా కాలువకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. గత ఏడాది జరిగిన నష్టం పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.కాలువకు తాత్కాలిక మరమ్మతులకే



పరిమితం కాకుండా పూర్తిస్థాయి పనులు చేపట్టి రైతుల పంటలను, ప్రజల రాకపోకలను కాపాడాలని కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించకపోతే రానున్న వర్షాలతో కాలువకు మరింత నష్టం జరిగి రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భవిత హైస్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (జనం సాక్షి)**కామా౼ండ్డి జిల్లాలోని భవిత హైస్కూల్‌లో గురువారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్ విద్యార్థులు, పాఠశాల సిబ్బందికి ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాలు, వాటి నుంచి రక్షించుకునే మార్గాలపై అవగాహన కల్పించారు.ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌ల మోసాలు, డెబిట్, క్రెడిట్ కార్డు మోసాలు, ఫేక మోసాలు, ఖూ× మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, పెట్టుబడి మోసాలపై వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఓటీపీ , పిన్ , సీవ్ , పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు.అనుమానాస్పద ఫోన్




కాల్స్, మెసేజ్‌లు, లింకులు, క్వార్ కోడ్‌లు, యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.సైబర్ నేరాల నియంత్రణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని ఎస్ఐ నరేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్, ణ4జ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20( జనంసాక్షి)**భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం (షబ్బీర్ అలీ నివాసం) వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు ఎలే మల్లికార్జున్ హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సాంకేతిక విప్లవానికి, ఆధునిక భారత నిర్మాణానికి ఆయన వేసిన పునాదులు దేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత





కల్పించడం, దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించేందుకు రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోయాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆయన చూపిన అభివృద్ధి మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ సేవలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తామని, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఐరేణి సందీప్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.

## అథ్లెటిక్స్‌లో తృశూల్‌కు ప్రథమస్థానం



**సిరిసిల్ల, ఆగస్టు 20, జనం సాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో బీజేఆర్ అగ్రికల్చరల్ కాలేజీ, సిరిసిల్ల విద్యార్థి ఆర్. తృశూల్ ప్రతిభ కనబరిచారు. అండర్-20 విభాగంలో నిర్వహించిన షాట్‌పుట్ ఈవెంట్‌లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా తృశూల్ ను కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థులు, క్రీడాభిమానులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# చెరువు కాలువలో చికెన్ వ్యర్థాల కలకలం

**సిరికొండ, ఆగస్టు 20 (జనం సాక్షి ):**సిరికొండ మండల కేంద్రం నుంచి కామారెడ్డి వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన నివాస ప్రాంతాలకు ఆనుకుని ఉన్న చెరువు కాలువలో చికెన్ సెంటర్ల వ్యర్థాలను పడేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చికెన్ సెంటర్ల నిర్వాహకులు కోళ్లను కోసిన అనంతరం మిగిలే వ్యర్థాలు, ఈకలు తదితరాలను కాలువలో పడేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలువలోని మురుగునీటితో చికెన్ వ్యర్థాలు కలిసిపోవడంతో పరిసర ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఇళ్లలో ఉండేందుకు కూడా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాల కారణంగా దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గత కొద్ది రోజుల క్రితం గ్రామస్థులు సర్పంచ్‌కు ఫిర్యాదు చేయగా, సర్పంచ్ స్పందించి చికెన్ సెంటర్ల





యజమానులతో మాట్లాడటంతో పాటు కాలువలో వ్యర్థాలు వేయవద్దని హెచ్చరిస్తూ నోటీసులు జారీ చేసినట్లు స్థానికులు తెలిపారు. అయితే కొన్ని రోజులు పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, మళ్లీ రాత్రి వేళల్లో చికెన్ వ్యర్థాలను కాలువలో పడేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. నివాస ప్రాంతాల సమీపంలో ఇలాంటి వ్యర్థాలను పడేయడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న చికెన్ సెంటర్ల నిర్వాహకులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, కాలువను పూర్తిగా శుభ్రం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు

## సుందిళ్ల లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న పెద్దపల్లి డీసీపీ



**రామగిరి, ఆగస్టు 20, (జనంసాక్షి ):** పెద్దపల్లి డీసీపీ బుక్యా రామ్‌రెడ్డి సతీసమేతంగా సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చన నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్ సమక్షంలో ఆలయ అర్చకులు రుద్ర భట్ల జయంత్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీసీపీ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

# వైద్యం వ్యాపారంగా మారి ప్రజలకు అందనిమోసపు రోజులు

**ముస్తాబాద్ ఆగస్టు 20 (జనం సాక్షి)**ప్రస్తుతం దేశంలో ప్రజలకు విద్య ,వైద్యం భారంగా మారుతున్న పరిస్థితి కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆసుపత్రుల పైన ప్రభుత్వాల నియంత్రణ ఏ మేరకు ఉందన్నది ప్రశ్నార్థకమే. ఈ క్రమంలో పేద, మధ్యతరగతి ప్రజల వైద్య అవసరాలను వ్యాపారంగా మలుచుకున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. ఎన్. హెచ్. ఏ, తెలిపిన నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 78% పైగా ప్రైవేట్ రంగంలో మాత్రమే వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. అంటే పరిస్థితి ఎంత ప్రమాదకర స్థాయికి చేరుకుందో అర్థం చేసుకోవచ్చు. తాజాగా ఎన్ .హెచ్ .ఎ . 2022 బి23 నివేదిక ప్రకారం ప్రభుత్వం రంగంలో 10 వేల 249 కోట్లు వైద్యరంగంలో ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. అంటే సుమారు ఒక్కొక్కరిపై 2,697 రూపాయలన్నమాట. ప్రైవేట్ రంగంలో వైద్య వ్యాపారం తెలంగాణ రాష్ట్రంలో పెద్ద మొత్తంలో జరుగుతున్నట్లు కనిపిస్తోంది. వైద్యాన్ని వ్యాపారంగా మలుచుకుని కేవలం వైద్యమే కాకుండ మందుల పేరు మీద కూడా వ్యాపారం జరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. అధికారికంగా అందుతున్న నివేదికల ప్రకారమే తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా హైదరాబాద్ నగరం లో సుమారు 3500 నుంచి



5000 కోట్ల ప్రైవేటు రంగంలో వైద్య వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల 140 కోట్ల నుంచి 230 కోట్ల వరకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం కోసం ప్రజల నుంచి వసూలు చేసిన విషయాన్ని ఆ నివేదికలు తెలుపుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఇంకా ఎక్కువ ఉండే అవకాశం ఉంది. మొత్తంగా ప్రజలకు అందాల్సిన వైద్య సేవలు వ్యాపారమయంగా మారి ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా ఆరోగ్య పరిరక్షణ పోరాట సమితి. చూపుతున్న పోరు దారి. తొలిసారిగా వైద్యం వ్యాపారంగా మారుతున్న తీరుపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పడ్డ ప్రజా ఆరోగ్య పరిరక్షణ పోరాట సమితి 'వైద్యం వ్యాపారంగా మారిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. వ్యాపార మయంగా మారిన వైద్యరంగంలోని దోపిడిని నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా సమీకృతం కావడం తెలంగాణ వ్యాప్తంగా ప్రజలను ఆలోచింప చేస్తుంది. 'ప్రజా ఆరోగ్య పరిరక్షణ పోరాట సమితి" దోపిడిని వ్యతిరేకిస్తూ ప్రజలు పోరుబాటలో పయనించాలని కోరుతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్యం వ్యాపారంగా దోపిడీ కేంద్రాలుగా మారుతున్న తీరు పై ప్రజలు నిలదీయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ప్రజలు కోరుతున్నారు

## సుందిళ్లలో వైకుంఠ రథానికి ప్రత్యేక పూజలు



**రామగిరి, ఆగస్టు 20, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో ఏర్పాటు చేసిన వైకుంఠ రథానికి గ్రామ సర్పంచ్ ముసుకుల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణగౌడ్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్‌గౌడ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక మట్టి రోడ్డు కోసం ధర్నా



**గంభీరావుపేట, ఆగస్టు 20, జనం సాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణం ఎదుట తాత్కాలిక మట్టి రోడ్డు ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో నాయకులు, డిగ్రీ విద్యార్థులు ధర్నా నిర్వహించారు. గంభీరావుపేట--లింగన్నపేట మధ్య మానేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని, అప్పటివరకు మట్టి రోడ్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రోడ్డు తొలగించడంతో బస్సులు సమయానికి రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎస్సై శ్రీకాంత్ ధర్నా వద్దకు చేరుకుని వారం రోజుల్లో తాత్కాలిక మట్టి రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ,జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్,నాయకులు దేవేందర్ యాదవ్ రాజేష్ చారి డిగ్రీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మల్లాపూర్ లో రాజీవ్ గాంధీ75వ జయంతి వేడుకలు



**మల్లాపూర్, ఆగస్టు20(జనంసాక్షి)**మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 75 వ జయంతి వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకుల మధ్యలో జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల స ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పుంద్రా శ్రీనివాస్ రెడ్డి, పుంద్రా లక్ష్మారెడ్డి, మిట్టపల్లి జీవన్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మరిపెల్లి మల్లయ్య, బాజోజి సత్యనారాయణ, క్యాతం సురేష్ రెడ్డి, ఎర్ర భూమయ్య, సిరిపురం రవీందర్ గడ్డం సోమారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఇల్లును ఢీకొన్న ట్రాక్టర్



ముత్తారం ఆగస్టు 20 (జనంసాక్షి): ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ వద్ద ఓ ట్రాక్టర్ అదుపుతప్పి టిఫిన్ షెడ్డు హోటల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో షెడ్డు పాక్షికంగా కూలిపోయినట్లు హోటల్ నిర్వాహకుల కుటుంబ సభ్యులు తెలిపారు. కాసర్ల గడ్డకు చెందిన సారక్క నిర్వహిస్తున్న టిఫిన్ షెడ్డు హోటల్‌ను ట్రాక్టర్ ఢీకొనడంతో షెడ్డు పాక్షికంగా దెబ్బతిన్నట్లు సారక్క కుమారుడు రాజ్‌కుమార్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండలం రాతిపెల్లి గ్రామానికి చెందినదిగా ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివి




**కమ్మర్పల్లి ఆగస్టు 20(జనంసాక్షి)** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనియని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. గురువారం రోజున రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశాన్ని ఐటి రంగంలో పునాది వేసిన నాయకుల్లో రాజీవ్ గాంధీ ప్రముఖంగా ఉన్నారని టెలికాం విప్లవానికి టెలిఫోన్ సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అలాగే విద్యారంగం లో 1986 లో జాతీయ విద్యా విధానం నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్ తీసుకువచ్చారు. 61 రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు దీంతో యువతకు ప్రజాస్వామ్య ప్రక్రియలో పెద్ద స్థాయిలో భాగస్వామ్యం లభించిందని ఈ ఘనత రాజీవ్ గాంధీ కే దక్కిందని అన్నారు .రాజీవ్ గాంధీ పాలనలో కంప్యూటర్లు,టెలికం,విద్యా, యువత భాగస్వామ్యం పంచాయతీరాజ్ మరియు ఆర్థిక సరళీకరణకు సంబంధించిన చర్యలు భారతదేశాన్నీ ఆధునీకరణకు ముఖ్యమైన పునాదులుగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, మాజీ అధ్యక్షుడు సుంకేటా రవి, జిల్లా నాయకులు తిప్పిరెడ్డి శీను,తక్కురి దేవేందర్,నాగపూర్ సర్పంచ్ అశోక్ ,హాసకొత్తూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల శ్రీకాంత్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేంద్రప్రసాద్ వేములవాడ జగదీష్,బుచ్చి మల్లయ్య,వన్నెల రాజేశ్వర్ ,శ్రీను,రాజేశ్వర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి




**కరీంనగర్ టౌన్, ఆగస్టు 20 , ( జనం సాక్షి)**దేశ, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉద్యోగ హామీలను అమలు చేయాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశంలో లక్షలాది మంది విద్యావంతులైన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షలకు పైగా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసి నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20 వేల పోస్టులతో పాటు డీఎస్సీ, జేఎల్, డీఎల్, గ్రూప్-1, 2, 3, 4 తదితర పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఉద్యోగాలు పొందే వరకు అర్హులైన నిరుద్యోగులకు నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాస పథకాన్ని వెంటనే అమలు చేసి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో స్థానిక యువతకు ప్రాధాన్యం కల్పించాలని, కొత్త పరిశ్రమలు, ఐటీ కంపెనీలను ఏర్పాటు చేసి స్థానికంగానే పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి స్వామికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గిట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, జి. బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, వెల్మారెడ్డి రాజిరెడ్డి, జి. రాజేశం, డి. నరేష్ పటేల్, కొప్పుల శంకర్, కోనేటి నాగమణి, తిప్పారపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ ఆచార్యులతో పథకమూరి శ్రీనివాసరావు సమావేశం



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 20, ( జనం సాక్షి)** స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో కరీంనగర్ సంకులం పరిధిలో శిక్షణ పూర్తి చేసుకున్న ఆచార్యులతో ప్రాంత సంఘటనా కార్యదర్శి పథకమూరి శ్రీనివాసరావు సమావేశమై పలు అంశాలపై మార్గదర్శనం చేశారు. అనంతరం కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల పాఠశాలల ప్రధానాచార్యులు, ప్రబంధకారిణి సభ్యులతో సమావేశం నిర్వహించి పాఠశాలల నిర్వహణ, విద్యా కార్యక్రమాలపై చర్చించి తగు సూచనలు చేశారు. తదనంతరం జిల్లా, విభాగ్ కార్యకారిణి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాంత సహ శైక్షణిక ప్రముఖ్ కడార్ల కుమార్, విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు, కార్యదర్శి మేచినేని దేవేందర్‌రావు, శైక్షణిక ప్రముఖ్ కాటం రవీందర్, కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల ప్రధానాచార్యులు పాల్గొన్నారు. కరీంనగర్ పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, అప్పిడి వకుళాదేవి, కొత్తూరి ముకుందం, ప్రబంధకారిణి సభ్యులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుండా షట్టర్ల నిర్మాణం



**ఆర్మూర్,ఆగస్టు 20(జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారుతుంది.ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగులా షట్టర్ల నిర్మాణం జరుపుతున్నారు.నివాస అనుమతులు తీసుకొని 7వ వార్డులో సిరి హాస్పిటల్ వెనుకాల కమర్షియల్ నిర్మాణం చేపడుతున్నారు.టిఎస్ బిపాస్ విధానాన్ని కొందరు అక్రమార్కులు తుంగలో తొక్కుతూ ఎలాంటి అనుమతులు లేకుండా షట్టర్ల నిర్మాణం,వాణిజ్య సముదాయాలు ఏర్పరచుకుంటున్నారు.అక్రమ షటర్ల నిర్మాణం, సెట్ బ్యాక్ లేకుండా కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ వైపు చూడడం లేదని వాడు ప్రజలు అంటున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణ షెడ్లను తొలగించాలని ప్రభుత్వానికి రావలసిన ఆధార వనరులని పక్కదారి పట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## మా పట్టా బుక్కులు మాకు ఇప్పించండి



**ఎడపల్లి, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :** 2018లో భూ హక్కులు వచ్చినప్పటికీ ఇప్పటివరకు పట్టా బుక్కులు ఇవ్వలేదని అయితే నిజామాబాద్కు చెందిన ఒక కార్పొరేటర్ ఆ భూములు నావి అంటూ తమను వేధిస్తున్నారంటూ గురువారం బాధిత రైతులు ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రికి విన్నవించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, 2018 నుండి తమకు ప్రభుత్వం అందించిన పట్టా పాస్ పుస్తకాలతో ఇప్పటివరకు భూములను సాగు చేయడం జరిగిందని అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ కార్పొరేటర్ తమకు చెందిన భూములు నావే అంటూ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ ఇబ్బందికి గురిచేస్తున్నారని వారు వివరించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తమకు పట్టా పాసు పుస్తకాలను ఇప్పించాలని వారు కోరారు.

## శాతవాహన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం




**ఆగస్టు 20 ( జనంసాక్షి )** యూనివర్సిటీ లో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు సభ్యత్వ కార్యక్రమాన్ని కొనసాగించాలని, సమాజ శ్రేయస్సు కోసం విశ్వవిద్యాలయం రెడ్ క్రాస్ సొసైటీ తో కలిసి పనిచేస్తుందని తెలియచేశారు. ఇప్పటికీ శాతవాహనలో దాదాపు 350 సభ్యులు సభ్యత్వం తీసుకున్నారని ఇంకా ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆచార్య ఉమేశ్ కుమార్ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, జాతీయ సేవా పథకం సమన్వయ కర్త డా. ఇ మనోహర్, పరీక్షల నియంత్రణాధికారి డా.సురేష్ కుమార్. అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ.-. కిషోర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. తదితరులు పాల్గొన్నారు

# చల్లూరు లో ఇసుక ట్రాక్టర్ల రవాణాతో మట్టి రోడ్డు ధ్వంసం



**వీణవంక ఆగస్టు 20(జనం సాక్షి)** వీణవంక మండలంలోని చల్లూరు గ్రామ పరిధిలోని గొల్లపల్లి వాసులు వ్యవసాయ పొలాలకువెళ్లే,మట్టి రోడ్డు ఇసుక ట్రాక్టర్ల రాకపోకతో ప్రమాదకరంగా మారిందన్నారు. గొల్లపల్లి వ్యవసాయ రైతులు పంట పొలాలకు వెళ్లే రోడ్డు 8 ఫీట్లు ఉండగా, పొలాలకు వెళ్లడానికి దారి చిన్నగా ఉండడంవల్ల వ్యవసాయ పనుల్ల నిమిత్తం ట్రాక్టర్లు,హార్వెస్టర్లు వెళ్లేందుకు,అక్కడ వ్యవసాయ భూములు ఉన్న రైతులు సమిష్టిగా దారిని మరింత పెద్దదిగా చేసుకొని, సొంత ఖర్చులతో మట్టి పోసుకుని మట్టి రోడ్డును వ్యవసాయ భూములకు వెళ్లేందుకు వీలుగా, మానేరు తీరం వరకు రెండు కిలోమీటర్ల దూరం 200 ఎకరాల పంట పొలాలకు మట్టి రోడ్డును సొంత ఖర్చులతో నిర్మించుకొని ,రాకపోకలు కొనసాగిస్తున్నారు.ఇటీవల చల్లూరు గ్రామంలో ప్రభుత్వ సాండ్ టాక్స్ చెక్ డ్యామ్ దగ్గర్లో ఏర్పాటు చేయగా, ఇటీవల కురిసిన వర్షాలకు చెక్ డ్యాం నిండగా,ఇసుక ట్రాక్టర్ల రవాణా దారులు, గొల్లపల్లి మీదుగా సాండ్ టాక్స్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా,సాండ్ టాక్స్ మార్చుగా ఇసుక ట్రాక్టర్లు ఒకేసారి ఇసుక రవాణా రాకపోకలు కొనసాగడంతో మట్టి రోడ్డు పాక్షికంగా దెబ్బతింది.ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డు సుమారు కిలోమీటర్ పూర్తిగా గుంతల మయం కాగా,కురిసిన వర్షం నీరుతో గుంతలలో వర్షపు నీరు నిలిచి,పంట పొలాలకు వెళ్లే వ్యవసాయదారులకు వ్యవసాయ కూలీలకు,గొర్ల కాపరులకు దారి ప్రమాదకరంగా మారింది.మట్టి రోడ్డు పరిస్థితిని గమనించిన గొల్లపల్లి వ్యవసాయ రైతులు గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మా గ్రామంలో ఇసుక ట్రాక్టర్ల వేగంతో ఓ ఇంటి గోడను ఢీకొట్టగా,పూర్తిగా గోడ కూలిపోయిందని,గొల్లపల్లి రైతులు పొలాలకు వెళ్లే దారి కొరకు,మా సొంత ఖర్చులతో మట్టితో,రోడ్డు మార్గాన్ని మరింత పెద్దదిగా చేసుకొని,రవాణా సాగిస్తున్న సందర్భంల,సాండ్ టాక్స్ పేరుతో ఇసుక ట్రాక్టర్ యజమానులు, రాత్రింబవళ్లు ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్ల రవాణాతో మట్టి రోడ్డు గుంతల మయమై వర్షం నీరు నిలిచి, వ్యవసాయ పొలాల వద్దకు పిండి బస్తాలు తీసుకుపోవడానికి టూవీలర్ పోని పరిస్థితులు ఏర్పడ్డాయి అని వారన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు,మండల అధికారులు మైనింగ్ అధికారులు,పోలీస్ అధికారులు జోక్యం చేసుకుని,ఇసుక ట్రాక్టర్లను ప్రభుత్వం చూపిన పాత రోడ్డు మార్గంలోనే ట్రాక్టర్లు నడిపేందుకు ఆదేశాలు జారీ చేయాలన్నారు.లేదంటే మట్టి రోడ్డు సంరక్షణకై,ఇసుక ట్రాక్టర్లు నిర్బంధం చేయడం జరుగుతుందని గొల్లపల్లి వ్యవసాయ రైతులు హెచ్చరించారు. గొల్లపల్లి రైతులు ఎద్దు రాయమల్లు,నేదురి రాజయ్య,బండ రాజయ్య, బండి ఓదెలు,ఎల్పుల సంతోష్,బండి శంకర్,ఎద్దు లక్ష్మయ్య,బండ రాజకొమురయ్య,బండి చిన్న రవి తదితరులు రైతులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహణ



**ఎడపల్లి, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :** ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీస్ ఫైరింగ్ కేంద్రంలో జిల్లా పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది విధుల్లో భాగంగా వినియోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండేలా , ఆయుధాలను సురక్షితంగా మరియు సమర్థవంతంగా వినియోగించే విధంగా ప్రాక్టికల్ శిక్షణ అందించారు. సిబ్బంది నిర్ణీత లక్ష్యాలపై ఫైరింగ్ నిర్వహిస్తూ లక్ష్యసాధన, ఖచ్చితత్వం, ఏకాగ్రత, ఆయుధాల వినియోగ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. అత్యవసర పరిస్థితులు, నేరస్తులపై చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి సందర్భాల్లో పోలీసులు తక్షణమే స్పందించాల్సి ఉంటుందని , అందుకు నిరంతర ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో అవసరమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా ఆయుధాలను వినియోగించే సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని , క్రమశిక్షణతో వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమ ఫైరింగ్ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుని , విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేలా సిద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ ఆర్మూర్ బోధన్ టాస్క్ ఫోర్స్ సిటిసి ట్రాఫిక్ ఏ.ఆర్ హోంగార్డ్స్ ఐ.టి ఏసిపిలు సిఐలు ఎస్హెచ్ఓలు పి.ఎస్.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి





**కరీంనగర్ టౌన్, ఆగస్టు 20, ( జనం సాక్షి)**కార్మిక హక్కులు, చట్టాలను పరిరక్షించేందుకు కార్మిక లోకం ఐక్యంగా ఉద్యమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన విమర్శించారు.కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో గురువారం ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్‌ను చాడ వెంకటరెడ్డి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతోందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు.సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని, తొలి రోజు నిర్వహించే బహిరంగ సభకు వేలాదిగా కార్మికులు తరలిరావాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, టేకుమల్ల సమ్మయ్యతో పాటు కొయ్యడ సృజన్‌కుమార్, న్యాలపట్ల రాజు, వెల్దండి దామోదర్, రజిత, పిట్టల సమ్మయ్య, కడారి బీరయ్య, కాశెట్టి లక్ష్మణ్, జంగ తిరుపతి, పిట్టల శ్రీనివాస్, జక్కుల ఆగయ్య, దాసరి , కెమ్మసారం శ్రీనివాస్మొగిలిపాలెం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు ఘనత రాజీవ్ గాంధీదే



**రాయికల్ ఆగస్టు 20 జనం సాక్షి :**ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్ళకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాం గంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు.ఐటీ పితామ హుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడు,ఆధునిక భారతవానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు.స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు లౌవుడియా సురేందర్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ,నాయకులు కోల శ్రీనివాస్,తంగేళ్ల రమేష్,పడిగెల రవీందర్,గన్నే రాజారెడ్డి,అచ్యుతరావు,బాపురపు నర్సయ్య,పిప్పోజి మహేందర్ బాబు, మున్నా ,సుధావేణి మురళి,మరిపెల్లి శ్రీనివాస్, కటుకం రాజేశం,సామల్ల వేణు,మోహన్ రెడ్డి, లింగన్న,ఆరె శీను,కృష్ణ,భూమేష్,దీపక్,అనుమండ్ల చంద్ర తేజ, కాసవేని రాజేష్,జలపతి,పడిగెల నరసింహ, కొత్తపెల్లి అరవింద్,కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి సహకార సంఘంలో జరిగిన దుర్వినియోగంపై ఆర్డీవోకు వినతి



**బోధన్, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల దుర్వినియోగంపైన విచారణ చేపట్టాలని కోరుతూ గురువారం అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్, పుట్టి నడిపి నాగన్న అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పార్వతి రాజేశ్వర్ ల ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీవో విజయ కుమారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎడపల్లి ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు ఎరువులు అమ్మిన డబ్బులు 28 లక్షల నుంచి 30 లక్షల వరకు ముగ్గురు సేల్స్ మెన్లు దుర్వినియోగం చేశారని ఈ మేరకు విచారం చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులు విక్రయించిన డబ్బులను జమ చేయకుండా తమ సొంతానికి వాడుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 13 తేదీన రైతు బీమా క్లోజ్ అవడం జరిగింది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రైతు బీమా పథకాన్ని యధావిధంగా కొనసాగాలని ఈ రైతు భీమకు యధావిధంగా నిధులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ నాయకులు కాశ, రవి, సుల్తాన్ సాయిలు, సిద్ధ పోశెట్టి. శ్రీపతి మల్లేష్ .సుదర్శన్ హనుమాన్లు. కొండ్ర లక్ష్మణ్ ఎల్ గంగాధర్ .మన్యం పోశెట్టి .గుండ్ల పెద్దలు ఎర్రన్న .గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్‌లో రూ.4 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం



**సిరికొండ, ఆగస్టు 20 (జనం సాక్షి ):**సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో రూ.4 లక్షల విలువైన డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ పనులను చేపట్టినట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు.చాలా కాలంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ సౌకర్యం సరిగా లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీ నిధులతో పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయితే మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ సంద్ర లత శంకర్ తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, వేల్పూర్ గంగారెడ్డి, తలారి హేమంత్, గంభీరావుపేట అఖిల్, కొమ్మెటి గంగాధర్, అరిగెల సావిత్రి, కాంగ్రెస్ నాయకులు మోహన్, భాస్కర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ నుంచి ఉపసర్పంచ్ వరకు



**కమాన్‌పూర్, ఆగస్టు 20, ( జనంసాక్షి ):** 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండలం సిద్ధిపల్లె గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్‌ను ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రఫీ వృత్తిలో కొనసాగుతూనే ప్రజాప్రతినిధిగా ఎన్నికై గ్రామ ప్రజలకు సేవలందిస్తున్నందుకు ఆయన సేవలను గుర్తించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగుతూ ప్రజాసేవలోనూ తనదైన ముద్ర వేస్తున్న కొత్తపల్లి సతీష్‌ను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.

## రెండు కుటుంబాలను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి



**సిరికొండ, ఆగస్టు 20(జనం సాక్షి ):** నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు గౌరవ డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి గారి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గురువారం పలువురు కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించారు.హుస్సేన్‌నగర్ సర్పంచ్ మల్లేష్ గారి తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న భాస్కర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తాళ్లరామడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి నరేష్ గారి తండ్రి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిరికొండ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బకారం రవి, తాళ్లరామడుగు సర్పంచ్ బకారం వరలక్ష్మి సంతోష్, ఉపసర్పంచ్ నవీన్, నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్, కిషోర్ గౌడ్, గడ్కోల్ సర్పంచ్ లతా శంకర్, గడ్డమీద తండా సర్పంచ్ కేతావత్ రాంసింగ్, సర్పంచ్ తండా సర్పంచ్ మలావత్ శోభా జీవన్ నాయక్, పాపా గంగారెడ్డి, హుస్సేన్నగర్ గంగారెడ్డి, జేసీబీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కలిసిన పద్మశాలి సంఘం నాయకులు



**మల్యాల ఆగస్టు 20 (జనం సాక్షి)** స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము ను సర్వాపూర్ గ్రామ పద్మశాలి సంఘ నాయకులు గురువారం ఆయన క్యాంప్ కార్యాల్లో కలిసి సంఘ భవనం పూర్తి కావడానికి కావలసిన 5 లక్షల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ హనుమంతు,పద్మశాలి సంఘ అధ్యక్షుడు బొద్దుల మహేందర్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బాలికల నెలసరి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



**బోధన్, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :** బోధన్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, శక్కర్ నగర్, బోధన్‌లో బాలికల నెలసరి ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలికలకు నెలసరి సమయంలో పాటించాల్సిన ఆరోగ్య, పరిశుభ్రత చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి బోధన్ సీడీపీఓ నందిని గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, నెలసరి అనేది వ్యాధి కాదని, ప్రతి బాలిక జీవితంలో జరిగే సహజమైన శారీరక ప్రక్రియ అని తెలిపారు. నెలసరి సమయంలో బాలికలు ఎలాంటి సిగ్గు లేదా భయం లేకుండా తమ సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా ఆరోగ్య కార్యకర్తలతో పంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత పాటించడం, ప్యాడ్‌లను సమయానుకూలంగా మార్చడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పోషకాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. బిహెచ్ఇడబ్ల్యు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి స్వప్న మాట్లాడుతూ, బాలికల ఆరోగ్యం మరియు శ్రేయస్సు వారి భవిష్యత్తుకు ఎంతో కీలకమని అన్నారు. నెలసరి గురించి సమాజంలో ఉన్న అపోహలు, సిగ్గు భావనలను తొలగించి బాలికలకు సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నెలసరి సమయంలో పాఠశాలకు రావడానికి బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పాఠశాల స్థాయిలో అవసరమైన సహకారం అందించాలని సూచించారు. అలాగే నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, తీవ్రమైన కడుపునొప్పి, తరచుగా నెలసరి తప్పిపోవడం వంటి సమస్యలు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలికలకు "నెలసరి సిగ్గుపడాల్సిన విషయం కాదు ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉండాల్సిన విషయం" అనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నాగ్రేసి, డిహెచ్ఈడబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ సౌమ్య, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో విద్యుత్ అంతరాయం

**రాయికల్ ఆగస్టు 20 జనం సాక్షి:**రాయికల్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా శుక్రవారం రోజున ఉదయం రాయికల్ ంబఎ-ర్ఫ్అశీఅ పక్కన ఉన్న పోలీస్ స్టేషన్ లో 11కేవీ/లు కొత్త లైన్ వర్క్ పనులు జరగనున్నాయి. ఈ కారణంగా రాయికల్ పట్టణంలోని రాయికల్ టౌన్ 1 ఫీడర్ నందు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది రేపు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది విద్యుత్ అంతరాయం కలిగే స్థలాలు జగిత్యాల రోడ్ నుండి బస్టాండ్ వరకు శివాజీ స్టాచ్యూన్ నుండి ఎమ్మార్వో కార్యాలయం భీమన్న గుడి మైతాపూర్ రోడ్ మరియు బస్టాండ్ నుండి వడ్డెర కాలనీ షాది ఖానా సివిల్ హాస్పిటల్ వెనకాల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో బక్కని నర్సింహులుతో మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్, ఆగస్టు 20 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మాజీ రాష్ట్ర అధ్యక్షులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులును టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్తులో మరింత పటిష్టం కావడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలపై ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు.రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి రోజులు వస్తాయని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని బక్కని నర్సింహులు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం, మాజీ కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి, ఎర్రోజు కిషన్, మండల పార్టీ కన్వీనర్ గజబింకర్ ఎల్లోజీ, తెలుగు మహిళా నాయకులు దొమ్మటి శృతి, రేణుక, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా ఉపాధ్యాయుల మానవహారం



**8వ కాలనీ (జనంసాక్షి) ఆగస్టు 20:** నల్గొండ జిల్లా నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య ఘటనపై 8వ కాలనీలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక మంచి ప్రిన్సిపల్‌ను విద్యార్థులే హత్య చేశారనే వార్త ప్రతి ఒక్కరినీ కలచివేసిందని పేర్కొంటూ గురువారం తెలంగాణ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి రూపారెడ్డికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు మందలించినప్పుడు దానిని సానుకూలంగా తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల భద్రత, తల్లిదండ్రుల బాధ్యత, విద్యార్థుల్లో నైతిక విలువలు, సమాజంలో పెరుగుతున్న అసహనం వంటి అంశాలపై ఈ ఘటన ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతోందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, సమాజం సమష్టిగా బాధ్యత వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల సంఘం (ట్రస్మా) ఉపాధ్యక్షుడు టంగుటూరి రాజయ్య, జిల్లా కోశాధికారి పాశం ఓదేలు యాదవ్, సింగరేణి పాఠశాల హెడ్మాస్టర్ స్వర్ణలత, శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, వాణి పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్, స్పందన పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రావు, బచ్పన్ పాఠశాల ప్రిన్సిపల్ సుధారాణి, కృష్ణవేణి పాఠశాల ప్రతినిధి ప్రకాష్, సత్యనారాయణతో పాటు కాలనీలోని అన్ని పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి మేముసైతం చేయూత



**బోధన్, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :** ఇటీవల జన్మించిన తమ బిడ్డ చికిత్స కోసం సోషల్ మీడియా ద్వారా సహాయం కోరిన ముధోల్ మండల కేంద్రానికి చెందిన జింకొల్ల జ్యోతి రమేష్ ల కుటుంబానికి లిమేముసైతం ఎన్జీఓలి తక్షణమే గురువారం స్పందించింది. ఈ కుటుంబానికి గతంలో ఇద్దరు కుమారులు పురిటిలోనే మరణించగా, మూడవ బిడ్డ పుట్టుకతోనే అస్వస్థతకు గురై నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు డబ్బులు లేక తల్లిదండ్రులు దాతలను వేడుకోవడం చాలా బాధాకరం. ఈ పరిస్థితికి స్పందించిన మేముసైతం ఎన్జీఓ చైర్మన్ డా. నవీన్ కుమార్ గైని బిడ్డ చికిత్స కోసం వెంటనే 5 వేల రూపాయలు 'మేముసైతం సంస్థ' తరుపున ఆర్థిక సహాయం అందించారు. ఈ కుటుంబానికి మరింత సహాయం అవసరం ఉంది.దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# జమ్మికుంట ఇండియన్ బ్యాంక్ లో కస్టమర్ అవగాహన కార్యక్రమం





**జమ్మికుంట,ఆగస్టు 20 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలోని ఇండియన్ బ్యాంక్ లో బ్రాంచ్ మేనేజర్ హరినాథ్ ఆధ్వర్యంలో కస్టమర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలతో పాటు సైబర్ నేరాలపై కీలక సూచనలు చేశారు.బ్యాంకు ఖాతా నంబర్, ఏటీఎం పిన్, ఓటీపీ, పాస్‌వర్డ్, సీవీవీ వంటి రహస్య వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని సూచించారు.అపరిచిత ఫోన్ కాల్స్,అనుమానాస్పద లింకులు,గుర్తుతెలియని యాప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అలాగే ఏటీఎం కార్డు వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,కార్డు పోయినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు,ఖాతాలోఅనుమానాస్పద లావాదేవీలు గుర్తిస్తే వెంటనే బ్యాంకును సంప్రదించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.ఇక బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల రుణాలు,గోల్డ్ లోన్లపై కూడా ఖాతాదారులకు వివరించారు.రుణం తీసుకునే ముందు వడ్డీ రేటు, కాలపరిమితి, వాయిదాలు,ఇతర నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు.2018లో ప్రారంభమైన జమ్మికుంట ఇండియన్ బ్యాంక్ శాఖ ప్రస్తుతం రూ.200 కోట్లకు పైగా లావాదేవీలను నిర్వహిస్తూ ఖాతాదారులకు సేవలు అందిస్తోందని బ్యాంకు సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్,గణేష్, శ్రీకాంత్,హర్షతో పాటు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

## మొక్కలను పంపిణీ చేస్తున్న చైర్ పర్సన్



**చొప్పదండి, ఆగస్టు 20 (జనం సాక్షి):** చొప్పదండి పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి సమక్షంలో వన మహోత్సవం మొక్కలు నాటండి పర్యావరణం కాపాడండి కార్యక్రమంలో భాగంగా మొక్కలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత– శ్రీనివాస్ మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు .మొక్కలు నాటండి పర్యావరణం కాపాడండి కార్యక్రమాలు భాగంగా పంపిణీ చేసిన మొక్కలను ప్రజలు నాటి వదిలేయడమే కాకుండా వాటిని పరిరక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస– గంగయ్య, వార్డు అధికారి లక్ష్మణ్, పెరుమాండ్ల గంగయ్య, కొత్త గంగారెడ్డి, మారు తిరుపతి రెడ్డి, కదారి శంకర్, అనుమల్ల సత్యం మెప్మా ఆర్పి అంజలి , స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మంథని, ఆగస్టు 20, ( జనంసాక్షి) :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తన ఆత్మీయ మిత్రుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల మృతి చెందడం పట్ల మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లిలోని వారి నివాసానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన మృతి తనకు వ్యక్తిగతంగా తీరని లోటని పుట్ట మధూకర్ పేర్కొన్నారు. వారి వెంట మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**వెల్గటూర్,ఆగస్ట్20(జనం సాక్షి):** భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గురువారం స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పేదలకు పండ్లు పంపిణీ చేశారు. .దేశం లో సాంకేతిక విప్లవం టెలికాం రంగ అభివృద్ధి ,యువతకు 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ,,పంచాయతీ రాజ్ వ్యవస్థకు చట్ట బద్దత తెచ్చి స్థానిక సంస్థలు బలపరచడం ద్వారా ఆధునిక భారత దేశ నిర్మాణం కోసం కృషి చేసిన మహా నేత రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. రాజీవ్ గాంధీ చూపిన బాటలో నడుస్తూ నవ భారత దేశ నిర్మాణానికి పునరంకితం అవుతామని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటి పర్తి శైలేంద్ర రెడ్డి,మెరుగు మురళి గౌడ్,గంద్ర శ్రీకాంత్ రావు,మెరుగు నరేష్, గుండాటి సందీప్ రెడ్డి,గంద్ర ప్రతాప్ రావు, బందెల ఉదయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా యాప్ ను తొలగించాలని సాటాపూర్ గేటు వద్ద బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో



**ఎడపల్లి, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా యాప్ ను వెంటనే తొలగించి పాత పద్ధతినే కొనసాగించాలని కోరుతూ గురువారం ఎఉత్తరాఖండ్‌కు చెందిన మహిళను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీసులు డపల్లి మండలం సాటాపూర్ గేటు వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఉత్తరాఖండ్‌కు చెందిన మహిళను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీసులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. యాప్ పేరుతో రైతులను మోసగించడంతో పాటు డీఏపీ కొనుగోలు చేస్తే లింకు పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అలాగే రైతులకు నిరంతర విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా యాప్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, గైని పోచయ్య, నాయకులు దుబ్బాక రవీందర్ గౌడ్, వుండి నాగేందర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, లాయక్, అల్తాఫ్, ముస్తాక్, బాబర్, పాషా, మహమూద్, మల్కా స్వామి, రాజా రెడ్డి, ఆకుల సురేష్, రవి గౌడ్, దశరథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.నాయకుల సమన్వయ లోపం – బయట పడ్డ వర్గ పోరు కాగా నిరసన కార్యక్రమంకు మొదట గురువారం చేయాలని గ్రూప్ లో పిలుపు ఇవ్వగా వెంటనే నిరసన కార్యక్రమాన్ని శుక్రవారంకు వాయిదా వేస్తున్నట్లు మరో మెసేజ్ రావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందాల్సి వచ్చింది. అయితే పార్టీలో గ్రూప్ రాజకీయాలు ఉండడంతోనే నాయకులు, కార్యకర్తలు ఆశించినంత స్థాయిలో కార్యక్రమానికి రాలేదనే ఆరోపణలు

## ఉత్తరాఖండ్‌కు చెందిన మహిళను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీసులు



**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 20 ( జనంసాక్షి)** :కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామ శివారులో రాజీవ్ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న వంతెన సమీపంలో ఈ నెల 3వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఒక గుర్తుతెలియని మహిళ ఒంటరిగా నిలబడి ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనుముల నిరంజన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఆ మహిళను సురక్షితంగా పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు.విచారణలో ఆమె పేరు రూపా రాథోర్ (35) అని, ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉధమ్‌సింగ్ నగర్ జిల్లా ఖాటీమా ప్రాంతానికి చెందినట్లు తెలిసింది. భర్తతో జరిగిన గొడవ కారణంగా సుమారు నాలుగు రోజుల క్రితం ఉత్తరాఖండ్ నుంచి వివిధ వాహనాల్లో ప్రయాణిస్తూ కరీంనగర్‌కు చేరుకున్నట్లు ఆమె తెలిపింది.ఆమె భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసుల వాహనంలో కరీంనగర్‌కు తీసుకువచ్చి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శక్తి సదన్‌లో చేర్పించారు. అనంతరం ఆమె తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆమె తమ కుమార్తె రూపా రాథోర్ అని, గత కొన్ని రోజులుగా కనిపించకుండా పోయిందని, భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయిందని తల్లిదండ్రులు తెలిపారు.పోలీసులు ఆమెను శక్తి సదన్‌లో సురక్షితంగా ఉంచి, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించారు. అనంతరం ఈరోజు ఆమె తల్లిదండ్రులు మీరాదేవి, రామ్‌గోపాల్ రాథోర్ ఉత్తరాఖండ్ నుంచి కరీంనగర్‌కు చేరుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా రూపా రాథోర్‌ను ఆమె తల్లిదండ్రులకు పోలీసుల సమక్షంలో సురక్షితంగా అప్పగించారు. వారు స్వస్థలానికి తిరిగి వెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయం తెలుసుకుని, రైలు ప్రయాణానికి అవసరమైన కొంత మొత్తాన్ని పోలీసులు అందజేశారు. అలాగే వారికి భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేసి, సురక్షితంగా స్వస్థలానికి వెళ్లేలా సహకరించారు.తమ కుమార్తెను సురక్షితంగా గుర్తించి, ఇన్ని రోజుల పాటు మంచి వసతులతో భద్రంగా చూసుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులకు రూపా రాథోర్ మరియు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు అందించిన సహకారం ఎప్పటికీ మరువలేమని, ప్రజలకు ఇదే విధంగా మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.రూపా రాథోర్‌ను తల్లిదండ్రులకు అప్పగించే సమయంలో పోలీసు సిబ్బంది, అక్కడి ప్రజలు భావోద్వేగానికి గురయ్యారు. ఒకవైపు ఆమె సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేయగా, మరోవైపు ఆమెను వీడ్కోలు పలికే సమయంలో కొంత భావోద్వేగ వాతావరణం నెలకొంది.

## వీల్‌చైర్ అందించి మానవత్వాన్ని చాటుకున్న వైకే ఫౌండేషన్



**8వ కాలనీ, ఆగస్టు 20 (జనంసాక్షి):** శారీరక ఇబ్బందులతో నడవలేక ప్రతిరోజూ తండ్రి భుజాలపై కాలేజీకి వెళ్తున్న 22 ఏళ్ల రజితకు 8వ కాలనీకి చెందిన ˉఖ ఫౌండేషన్ సభ్యులు అండగా నిలిచారు. రజిత పరిస్థితిని తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు ఆమె చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా వీల్‌చైర్‌ను అందజేశారు.ఈ సందర్భంగాˉఖ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేశ్, రాష్ట్ర అధ్యక్షుడు అరిగేలా వెంకటేశ్, సభ్యులు బీర రమణ, నందకిశోర్, జీవన్ మాట్లాడుతూ.. రజిత ప్రతిరోజూ తన తండ్రి భుజాలపై కాలేజీకి వెళ్లాల్సిన పరిస్థితి బాధాకరమని అన్నారు. ఆమె చదువు కొనసాగించేందుకు తమవంతు సహాయంగా వీల్‌చైర్ అందించినట్లు తెలిపారు.అవసరంలో ఉన్న వారికి మనకు చేతనైన సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రజిత తన చదువును విజయవంతంగా కొనసాగించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడమే ˉఖ ఫౌండేషన్ లక్ష్యమని సభ్యులు తెలిపారు. రజితకు వీల్‌చైర్ అందించిన ఫౌండేషన్ సభ్యులను స్థానికులు అభినందించారు.

# సిరిసిల్లలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 20 (జనం సాక్షి)** భారతదేశంలో అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ లు కొనియాడారు. సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై దేశంలో అనేక సంస్కరణలు రాజీవ్ గాంధీ తీసుకువచ్చారని పేర్కొన్నారు. సాంకేతిక కంప్యూటర్ యుగంగా భారత దేశంలో కంప్యూటర్లు టెలికాం విప్లవానికి స్వీకారం చుట్టి, నేటి ఐటీ రంగానికి బలమైన బేస్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజా పాలన కొనసాగాలని గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను




చక్కదిద్దారని, పంచాయతీరాజ్, మున్సిపల్ సంస్థలకు చట్టబద్ధత కల్పించిన మహోన్నతవ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కౌన్సిలర్లు బొద్దుల శ్రీనివాస్, కూరపాటి శ్రీశైలం, వెంగళ లీల లక్ష్మి నరసయ్య, గోలి రమణ, రాగుల జగన్, మంగకిరణ్, రవికుమార్, శ్రీకాంత్, అశోక్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణలకు గురై మోసపోవద్దు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 20, ( జనం సాక్షి)**డాక్టర్స్ స్ట్రీట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు)లో మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ మాట్లాడుతూ బాలికలు మాదక ద్రవ్యాలు, సైబర్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆకర్షణలకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని, స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, ఇతర సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాలు వివిధ రూపాల్లో పిల్లలను ఆకర్షించే అవకాశం ఉందని, చాక్లెట్లు వంటి పదార్థాల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని




ఆయన సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయడంతో పాటు చైల్డ్ హెల్ప్ లైన్ 1098ను సంప్రదించాలని కోరారు .కార్యక్రమంలోసాయికిరణ్,పధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో ఇస్రోపై అవగాహన సదస్సు

**8వ కాలనీ (సిటీన్యూస్), ఆగస్టు 20**: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన విజయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ందుకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం ఏరియా-2 పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీ సెక్టార్-3లో ఉన్న సింగరేణి పాఠశాలను ప్రముఖ ఇస్రో శాస్త్రవేత్త డా. గంజి వెంకట నారాయణ సందర్శించారు. అనంతరం పాఠశాల సమీపంలోని కమ్యూనిటీ హాల్‌లో 'ఇస్రోపై అవగాహన' అనే అంశంపై సుమారు మూడు గంటల పాటు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన చంద్రయాన్, మంగళయాన్, గగనయాన్ వంటి ప్రతిష్టాత్మక ఇస్రో మిషన్లలో తనకు ఉన్న అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో భారతదేశం సాధించిన ప్రగతిని, శాస్త్రవేత్తలు చేసిన కృషిని వివరించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎన్. వేణు గోపాల్ మాట్లాడుతూ.. ఇలాంటి విజ్ఞానపరమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని





అన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు స్వర్ణలత మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇంతటి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు

## నూతన మండల విద్యాశాఖ అధికారికి సన్మానం



**ఆర్మూర్,ఆగస్టు 20(జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్మూర్ మండల విద్యాశాఖ అధికారి ఎం. రవీందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. నూతన బాధ్యతలు తీసుకున్న ఎంఈఓ విజయవంతంగా సేవలందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. విద్యా రంగంలో పాఠశాలల, విద్యార్థుల,ఉపాధ్యాయుల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు,స్మైల్స్ ది స్కూల్ డైరెక్టర్ రఫీ గౌహర్,బ్లూ బర్డ్స్ ప్రిన్సిపల్ అవేస్‌ఉద్దీన్ అల్ నూర్ స్కూల్ మజీద్, రెయిన్‌బో స్కూల్ డైరెక్టర్ రెహమాన్,క్రీసెంట్ స్కూల్ అబ్దుల్ రెహమాన్,సోఫా స్కూల్ మజీద్ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకే ఎన్నికలు



**ఆర్మూర్,ఆగస్టు 20(జనంసాక్షి):**విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ ప్రతిభను పెంపొందించేందుకు ఎన్నికలు దోహదపడతాయని ఆర్మూర్ కాంతి హై స్కూల్ పాఠశాల డైరెక్టర్ శశాంక్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ కాంతి హై స్కూల్ లో స్కూల్ ఎన్నికలు అట్టహాసంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్,కరస్పాండంట్ కాంతి గంగారెడ్డి,డైరెక్టర్లు హిమరణి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానంగా విద్యార్థుల ఎన్నికల్లో హెడ్ బాయ్,హెడ్ గర్ల్,స్పోర్ట్స్ కెప్టెన్(బాయ్స్),స్పోర్ట్స్ కెప్టెన్(గర్ల్స్),కల్చరల్ కో ఆర్డినేటర్స్ ను ఎన్నుకొన్నారు. రాజ్యాంగం హక్కులు, ప్రజాస్వామ్యం,ప్రజా జీవితంలో ఉండే ఒడిదొడుకుల గురించి వారికి అవగాహన కల్పించడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. రానున్న భవిష్యత్తు రోజుల్లో విద్యార్థులు,రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

## జయంతి ఉత్సవాలకు శ్రీను బాబుకు ఆహ్వానం



**కమాన్ పూర్, ఆగస్టు 20 జనంసాక్షి ) :** పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు ప్రసిద్ధ శ్రీ ఆదివారా స్వామి దేవస్థానంలో శ్రావణ మాసంలో 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు వివిధ పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల ఆహ్వాన పత్రికను టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ , ఈఓ కాంత రెడ్డి, ఆలయ అర్చకులు శ్రీరామానుజ చార్యులు, డైరెక్టర్లు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటనను అడ్డుకుంటాం..

**గౌరవెల్లి కెనాల్ భూబాధితుల హెచ్చరిక**

**24లోగా నష్టపరిహారం చెల్లించకుంటే పల్లె పల్లెన ప్రభాకర్ అన్న కార్యక్రమం బంద్..**

**మంత్రి పొన్నంకు నవాబుపేట,ఇందుర్తి గ్రామ రైతుల అల్టిమేటం..**



**చిగురుమామిడి ఆగస్టు 20 (జనంసాక్షి):** గౌరవెల్లి కుడి కాలువ భూబాధితుల సమస్యలను పరిష్కరించకుండా చిగురు మామిడి మండలంలో పర్యటిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అడ్డుకుంటామని నవాబుపేట, ఇందుర్తి గ్రామాల రైతులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ఈ నెల 24న మండలంలో నిర్వహించ తలపెట్టిన పల్లె పల్లెన ప్రభాకర్ అన్న కార్యక్రమాన్ని స్తంభింపజేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గురువారం గౌరవెల్లి కుడి కాలువ కెనాల్ బాధితులు, రైతులు ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు.2024సంవత్సరం నుండి కుడి కాలువ నిర్మాణం కారణంగా తాము తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాలువ తవ్వకాల్లో భూములతో పాటు ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న విలువైన చెట్లు, బోరు బావులు, పైపులైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని,కానీ ఇంతవరకు వాటికి సంబంధించిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించలేదని మండిపడ్డారు.తమ సమస్యలను పూర్తిగా విస్మరించి మంత్రి గ్రామాల పర్యటనకు రావడం సరికాదని రైతులు పేర్కొన్నారు.ఈ నెల 24లోపు బాధితులందరికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి,న్యాయం చేసిన తర్వాతే మంత్రి తమ గ్రామాలలోకి అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు.ఒకవేళ 24లోగా సమస్యలు పరిష్కరిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికి,తామే దగ్గరుండి పల్లె పల్లెన ప్రభాకర్ అన్న కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని రైతులు తెలిపారు. అలా కాకుండా మొండిగా వస్తే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని ఘాటుగా హెచ్చరిస్తూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.



## భరోసా ఆధ్వర్యంలో దివ్యాంగుల పాఠశాలలో స్పీకర్ వితరణ

**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 20 (జనంసాక్షి ) :** భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జడల స్వప్న పుట్టినరోజు సందర్భంగా గురువారం దివ్యాంగుల (అంధుల) పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం పోర్టబుల్ సిస్టమ్ స్పీకర్‌ను వితరణ చేశారు. సమాజంలో పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.ఈ సేవా కార్యక్రమానికి దాతగా కుమార్తె జడల వర్షిణి సహకరించారు. పుట్టినరోజు వేడుకను సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించడం ద్వారా సేవా స్ఫూర్తిని చాటారని భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అకెనపెల్లి నాగరాజు గారు అన్నారు.ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అక్కినపల్లి శివ జ్యోతి నాగరాజు, జడల స్వప్న, జడల వర్షనీ, అందుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ , ఉపాధ్యాయులు రమేష్ , సరళ ప్రతినిధులు,కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.మన ఆనందాన్ని నలుగురి ఆనందంగా మార్చడమే నిజమైన వేడుక" అనే సందేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## టీబి ముక్త భారత్ పై స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ

లేనందు వల్ల డిబిటి తిరస్కరించడం జరిగింది కావున వారిని కూడా ఆధార్ లింక్ బ్యాంక్ అకౌంట్ లను చేయించి డిబిటి నీ ఇవ్వాలన్నారు.అన్ని మండలాలలో ఉన్న ప్రత్యేక అధికారుల సహాయ సహకారాలతో స్వచ్ఛంద సేవా సంస్థలను మోటివేట్ చేస్తూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్లు ఇచ్చే లాగా చూడాలన్నారు. క్షయ వ్యాధిపై వివరణత్మకమైన సమాచారం కంటే క్షేత్రస్థాయిలో సాధించిన లక్ష్యం మరియు ఎదురైన అవరోధాలను దృష్టిలో ఉంచుకొని మిగతా లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజేశ్వరి గారు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 975 క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ప్రతి మండలంలో ఉన్న స్పెషలాఫీసర్, ఐదుగురు ఎన్సిసి వాలంటీర్లు మరియు ఐదుగురు మేరా యువభారత్ వాలంటీర్లతో కలిపిఆ మండలంలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తుల పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఒక క్షయ వ్యాధిగ్రస్తుడికి పోషకాహార కిట్టును ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. టీబీ ఎంబీఏ 1.0 2025లో జనవరి నుండి జూన్ వరకు 97% చికిత్స పూర్తయిందని అన్నారు. నిక్షయ్ పోర్టల్ ను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, నిక్షయ్ మిత్ర లో సైకో సోషల్ మిత్ర, న్యూట్రిషన్ సపోర్ట్ మిత్ర, డయాగ్నోసిస్ సపోర్ట్ మిత్ర గా నమోదు చేయాలన్నారు. ఆ తర్వాత క్షయ వ్యాధికి సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని పిపిటి ద్వారా డిటిసి ఓ డాక్టర్ దేవీ నాగేశ్వరి చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాయన్న, జడ్పీ సీఈవో సాయా గౌడ్, డి ఐ ఓ డాక్టర్ అశోక్, జిల్లా ఉప వైద్యాధికారి నిజాంబాద్ డివిజన్ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ నవ్య, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## రక్షణ పరికరాలు కొనుగోలు చేయండి సింగరేణి..

**- ఉద్యోగుల ప్రాణాలు కాపాడండి..**

**- టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి..**

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి వేలకోట్ల రూపాయల లాభాలు సాధిస్తున్నా సింగరేణి కంపెనీ రక్షణ పరికరాల కొనలేని దుర్మార్గమైన పరిస్థితి నెలకొందని,సింగరేణి ఉద్యోగులకు సరైన పని స్థలాలలో సరైన పనిముట్లు ఇవ్వకుండా కార్మికులను ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నదని ఆవేదన వ్యక్తపరుస్తూ ఆర్జీవన్ యజమాన్యానికి గురువారం సాయంత్రం వినతిపత్రం సమర్పించారు.సింగరేణిని నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,దేశంలో సరైన బొగ్గు నిల్వలు లేక అల్లాడుతున్న కరువు పరిస్థితి ఏర్పడుతుంది, దేశంలో మరియు రాష్ట్రాలలో కరెంటు డిమాండ్ ఉన్న బొగ్గు నిల్వలు లేక కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కరెంటు కొరతతోగృహ అవసరాలకు, పరిశ్రమలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందన్నారు.సింగరేణి కార్మికులకు రక్షణ పరికరాలు (బిట్లు రూబోల్టింగ్ రెగ్యున్స్ క్యాప్సిల్స్, గ్లౌజెస్ ఎస్డిఎల్ ఎల్ హెచ్ డి పరికరాలు నట్స్ అండ్ బోల్ట్ ఎలక్ట్రికల్ మెకానికల్ అండ్ మైనింగ్ సంబంధించిన పరికరాలు) ఇవ్వకుండా కార్మికులను



తీవ్ర ఇబ్బంది పెడుతున్న కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సింగరేణి యాజమాన్యం కార్మికుల కోసం మాట్లాడలేని ప్రాతినిధ్య సంఘం మరియు గుర్తింపు సంఘాలు విఫలమైనాయి, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సింగరేణి ఉద్యోగులకు రక్షణ పరికరాలు సరైన పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నాడు.సెంట్రల్ కమిటీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురన్న, ఆర్జీవన్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో బ్రాంచ్ కమిటీ కొండ్ర, అంజన్న, దూట శేషగిరి, దేవేందర్, నరేష్, మాసాడి సాయికుమార్, ఫిట్ సెక్రటరీలు మురళి తిరుపతి లక్ష్మణ్, పులిపాక శంకర్, జనగామ మల్లేష్, రవీందర్ సంపత్ రాజు భాస్కర్ మల్లారెడ్డి మధు రాకేష్ భాస్కర్ అనురాజ్ కుమార్, చంద్రయ్య, టీబీజీకేస్ నాయకులు సింగరేణి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ



చొప్పదండి, ఆగస్టు 20 (జనం సాక్షి): నల్గొండ జిల్లాలో జరిగిన పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి రూపా రెడ్డి దారుణ హత్యకు నిరసనగా చొప్పదండి ట్రస్మ ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు అందరూ కలిసి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తెలంగాణ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ట్రస్మా అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి ఘటనకు కారకులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ,భవిష్యత్తులో ఇట్లాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కృషి చేయాలని, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయునిలకు తగిన రక్షణ కల్పించాలనికోరారు. పిల్లల అలవాట్లను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని పిల్లలు ఫోను చూస్తూ చెడు అలవాట్లకు లోనవుతున్నారని ఫోన్ చూస్తున్నప్పుడు పిల్లలను గమనించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ట్రస్మ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి , పద్మాకర్ రెడ్డి,తమ్ముడి శ్రీమతి, కనకరాజు, లక్ష్మారెడ్డి ,నరేందర్, రాకేష్ రెడ్డి, రవికుమార్ లింగారావు ,దేవానంద్ , చొప్పదండి మండల అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

### అడ్డం తిరిగిన ఎడపల్లి సహకార సంఘం డైరెక్టర్లు

# గోడు వెలబుచ్చిన సేల్స్ మెన్లు

### సంఘం అభివృద్ధి విషయంలో రాజీ ప్రసక్తే లేదు



**ఎడపల్లి, ఆగస్టు 20 ( జనంసాక్షి ) :** ఎడపల్లి సహకార సంఘంలో ఎరువుల కుంభకోణం కథ బుధవారం మరో మలుపు తిరిగింది. సహకార సంఘం డైరెక్టర్లు పరశురాం గౌడ్, బర్దిపూర్ ప్రవీణ్, కమలాకర్ రెడ్డి, పరిగె సుమన్, ఎం సురేష్, రాములు విలేకరుల సమావేశం నిర్వహించి సహకార సంఘంలో జరిగిన ఎరువుల కుంభకోణంలో సహకార సంఘం డైరెక్టర్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అయితే సంఘంలోని సేల్స్ మెన్లు ఇంత అవినీతికి పాల్పడితే ఈ విషయంలో సహకార సంఘం కార్యదర్శి రాజారాం ఎందుకు స్పందించలేదన్నారు. నిధుల దుర్వినియోగం విషయంలో పూర్తి బాధ్యత సహకార సంఘం కార్యదర్శి తీసుకోవడంతో పాటు దుర్వినియోగం అయిన 28 లక్షల నిధులను ఆయనే సంఘంకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే అప్పటివరకు కార్యదర్శి కార్యాలయానికి రాకుండా ఉండాలని లేకుంటే రైతులతో కలసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

**మేము ఏ తప్పు చేయాలేదు - కారదర్శి తప్పుదోవ పట్టించారు**

ఎరువుల కుంభకోణం విషయంలో తాము ఏ తప్పు చేయలేదని అయితే సహకార సంఘం కార్యదర్శి రాజారామ్ తప్పుడు లెక్కలు సృష్టించి మమ్మల్ని బలి చేయడం జరిగిందని సేల్స్ మెన్లు కేసరి ప్రభాకర్ గౌడ్, బాలు, జగన్ లు స్పష్టం చేశారు. తాము నిబంధల మేరకు ఎరువుల విక్రయాలను చేయడంతో పాటు డబ్బులను సైతం సంఘం ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అయితే పాత బకాయిలను సైతం తమ పరిధిలో చేర్చి తప్పుడు లెక్కలు సృష్టించి కార్యదర్శి మమ్మల్ని బలి చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

**సంఘం అభివృద్ధి విషయంలో రాజీ లేదు:సహకార సంఘం కార్యదర్శి రాజారాం**

ఎరువుల విక్రయానికి సంబంధించి ముగ్గురు సేల్స్ మెన్లు నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందని అందుకు సంబంధించిన రికార్డులు ఉన్నాయన్నారు. ఆడిట్ అధికారులు పూర్తిగా విచారణ చేపట్టిన తర్వాతనే సేల్స్ మెన్లపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రికవరీ విషయంలో ఒకరు డబ్బులు తిరిగి చెల్లించడం జరిగిందని మరొకరు చెల్లిస్తానని సంతకం చేయడం జరిగిందని మరొకరికి స్పీడ్ పోస్ట్ పంపించగా తిరిగి సంఘానికి రావడం జరిగిందన్నారు. వారి విషయాన్ని జిల్లా అధికారులకు నివేదించడం జరిగిందని వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డైరెక్టర్ల సంతకాలతో తీర్మానం చేసి జిల్లా అధికారులకు నివేదికను అందించడం జరిగిందని కార్యదర్శి రాజారాం వివరించారు.



# పదవుల కోసం.. పార్టీలు మారే మీరా.. బీఆర్ఎస్ పాలన గురించి మాట్లాడేది..

**◆షాపింగ్ మాల్ నిర్మాణ పనులను ఆపి డబ్బులు డిమాండ్ చేసిన విషయం మర్చిపోయావా...?**

**◆మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు..**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (జనంసాక్షి)**
పదవుల కోసం.. పార్టీలు మారే మీరా..బీఆర్ఎస్ పాలన గురించి మాట్లాడేదని,షాపింగ్ మాల్ నిర్మాణ పనులను ఆపి డబ్బులు డిమాండ్ చేసిన విషయం మర్చిపోయావ అని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు అన్నారు. గురువారం ఆమె బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు అనిత-శ్రీకాంత్, జ్యోతి- తిరుపతి రెడ్డి, లావణ్య- శ్రీనివాస్ లతో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో వేములవాడ పట్టణం అభివృద్ధి దిశగా అడుగులు ముందుకేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పట్టణంలో కాంగ్రెస్ కౌన్సిలర్ల అక్రమ వసూళ్ల వ్యవహారంపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్ల అక్రమాలు,వసూళ్ల వ్యవహారాలను త్వరలోనే బయట పెడతామని ఆమె హెచ్చరించారు.మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పదవి కోసం, అవసరాల కోసం పార్టీ మారిన విషయాన్ని మర్చిపోయి అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.తనపై వ్యక్తిగతంగా ఓ కౌన్సిలర్ చేసిన ఆరోపణలను ఖండించారు. అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించడం తప్పు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎలాంటి తప్పు జరుగలేదని స్పష్టం చేశారు. దమ్ము, ధైర్యం ఉంటే బయటపెట్టండి అంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తి అయ్యిందని అబద్ధపు కూతలు కూస్తున్నారని, 6 నెలలు గడుస్తుందని,పాలనపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పుడు కౌన్సిలర్ గా ఉండి, షాపింగ్ మాల్ నిర్మాణాల పనులు ఆపి, డబ్బులు డిమాండ్ చేసింది ఎవరో ప్రజలందరూ గమనించారని గుర్తు చేశారు. చేపూరి మధుకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని,కావాలనే బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అవగాహన లేని మాటలు మాట్లాడి ప్రజల ముందు చులకన కావద్దన్నారు.24వ వార్డులో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చింది ఎవరు అంటూ ప్రశ్నించారు. బఫర్ జోన్‌లో ఉన్న ఇళ్లను కూల్చివేస్తామని గతంలో చెప్పి, ఇప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.35 నుంచి 40 మందికి నోటీసులు ఇచ్చి వారి ఇళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.తమకు అనుభవం ఉంది కాబట్టే అవినీతిపై ప్రశ్నిస్తున్నామన్నారు.ప్రజల ఆశీర్వాదంతో ఐదుసార్లు గెలిచామని 9,10వ వార్డు ప్రజలే తమకు దేవుళ్లని గుర్తు చేశారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారు దమ్ముంటే వాటిని నిరూపించాలని డిమాండ్ చేశారు. అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.

### కరీంనగర్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

ఏ. తిరుపతి (పీసీ 626), కె. మహేష్ (పీసీ 3018), వి. శైలజ (డబ్ల్యూ పీసీ 576) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

కోనరావుపేట(జనంసాక్షి):
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశ సేవలో ఆయన వీరమరణం పొందారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిలు షేక్ ఫిరోజ్ పాషా, గొట్టే రుక్మిణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, సర్పంచులు మస్కూరి కాశీరాం, లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాందాల లింబయ్య, మ్యాకల ప్రభాకర్ రెడ్డి, అజీమ్ పాషా, ఆత్మ కమిటీ మెంబర్ ధర్మయ్య, రాసరవీందర్ రెడ్డికాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## విశ్వకర్మ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వాలంబన దిశగా అడుగు వేయాలి

**◆స్వర్ణ కార భవన్లో విశ్వకర్మ మహిళలకు బిఎన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ**

**◆కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభోత్సవంలో డాక్టర్ బి. నరేందర్ రావు పిలుపు**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 20 ( జనంసాక్షి):**
విశ్వకర్మ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వాలంబన సాధించాలని, కుట్టు మిషన్ శిక్షణతో తమ కాళ్లపై తాము నిలబడి రోజువారీ ఉపాధి పొందడం కోసం బిఎన్ రావు ఫౌండేషన్ అలుపెరుగని కృషి చేస్తుందని, ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి. నరేందర్ రావు అన్నారు. నగరంలోని 66వ డివిజన్లో డాక్టర్ బి.ఎన్.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 మంది విశ్వకర్మ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.ఎన్ రావు మాట్లాడుతూ... సమాజంలో సబ్బండ వర్గాలు ముఖ్యంగా అన్నగారిన బడుగు బలహీన వర్గాల మహిళలకు చేయూతనందించి ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించి, వారి ఆర్థిక పురోగతికి తోడ్పాటు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సేవా దృక్పథంతో, స్వయం ఉపాధితో పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ఫౌండేషన్ లక్ష్యం అన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా కుల మతాల కతీతంగా ఎన్నో రకాలుగా అనేకమైన సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం తో పాటు అసెంబ్లీ నియోజకవర్గంలో చాలా చోట్ల తమ ఫౌండేషన్ ద్వారా వందలాది మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను ఏర్పాటు చేసి, వారు ఉపాధి పొందేందుకు తమ ఫౌండేషన్ తోడ్పాటు అందించిందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ, బి.గంగా, డాక్టర్ అలీమ్, డాక్టర్ మహేష్ తోపాటు మహిళలు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**యువతకు ఓటు హక్కు ఇచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ - డా. మేడిపల్లి సత్యం**

**రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం - కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**

**కరీంనగర్ రాజీవ్ చౌక్ లో రాజీవ్ గాంధీకి ఘన నివాళులు కాంగ్రెస్ నాయకులు**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 20 (జనంసాక్షి) :
కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, ఆధునిక భారత నిర్మాత, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం కరీంనగర్ లోని రాజీవ్ చౌక్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పలువురు నేతలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించి, రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు.
అనంతరం టిపిసిసి ఆదేశాల మేరకు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా 18 ఏళ్లు నిండిన యువతకు కొత్త ఓటర్ నమోదు - ఫారం-6 నింపే కార్యక్రమాన్ని నిర్వహించగా డిసిసి మేడిపల్లి సత్యం 18 సంవత్సరాలు నిండిన యువతకు నూతన ఓటరు నమోదు ఫారం స్వయంగా పూరించి అందజేశారు.
కార్యక్రమాన్ని ఉద్దేశించి డా. మేడిపల్లి సత్యం గతో పాటు పలువురు నేతలు మాట్లాడుతూ... మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యానంతరం ఈ దేశం ఒక మంచి నాయకత్వం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఈ దేశాన్ని నడిపించగల సమర్థులైన



నాయకులు రాహుల్ గాంధీ అని ప్రతి పౌరుడు విశ్వసించారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవి చేపట్టి దేశంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ఐటీ రంగంతో పాటు టెలి కమ్యూనికేషన్ విభాగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి నేడు ప్రతి పేదవాడు సెల్ ఫోన్, కంప్యూటర్ వినియోగించడానికి పునాదులు వేసిన గొప్ప నాయకులు, గ్రామాలు దేశానికి వెన్నెముక కావాలని స్థానిక సంస్థలను బలోపేతం చేసిన నాయకులు, నాడు దేశంలో బ్రిటిష్ విద్యా విధానం కొనసాగుతుంటే రాజీవ్ గాంధీ సారధ్యంలో నూతన విద్యా విధానం పాలసీ తీసుకువచ్చి నేడు కార్పోరేట్ విద్యాలయాలను మించిన సకల సౌకర్యాలతో వేల మంది చదువుకుంటున్న జవహర్ నవోదయ విద్య అంకురార్పణ చేసినారు. ఈ కార్యక్రమం లో నాయకులు పురుమల్ల శ్రీనివాస్, రాచకొండ చక్రధర్ రావు, మడుపు మోహన్, వెన్న రాజ మల్లయ్య, పర్వత మల్లేశం, కాంతాల జగన్ రెడ్డి, మూల రవీందర్ రెడ్డి, ఇక్రమ్, ముస్తాక్ అహ్మద్, ముత్యం శంకర్ గౌడ్, మల్యాల సుజిత్ కుమార్, వెన్నం రజిత రెడ్డి, వంగల విద్యాసాగర్, మునిగంటి అనిల్, కామ్రెడ్డి రాంరెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, చర్ల పద్మ, గుండాటి శ్రీనివాసరెడ్డి, చింతల కిషన్, లింగంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. జవహర్ రోజ్‌గార్ యోజన నిధులు గ్రామాలకు తీసుకువచ్చిన మొట్టమొదటి వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. ఐటి రంగంలో విప్లవనాత్మకమైన మార్పులు తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. చివరికి ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేతగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దత్తాద్రి గౌడ్, జిల్లా నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, ఎన్కే సాహెబ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, మేడిపల్లి దేవానందం, చేపూరి రాజేశం, చెన్ని బాబు, గంట బుచ్చగౌడ్, భాగ్యరాజ్, వెంకటేష్ మూర్తి, మిండె శ్రీనివాస్, పద్మారెడ్డి, దండు శ్రీనివాస్, సత్యనారాయణ, లింగం గౌడ్‌లు పాల్గొన్నారు.

## కిష్టంపల్లిలో కాంగ్రెస్ పార్టీ గద్దె కూల్చివేత



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20, (జనంసాక్షి) :

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎల్లారెడ్డిపేట మేదర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టంపల్లి గ్రామంలో ఇక్కడి కాంగ్రెస్ పార్టీ అభిమాని, కార్యకర్త పయ్యావుల దేవయ్య తన సొంత డబ్బులతో నిర్మించి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాగా ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ గద్దెను కూల్చివేశారు. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పయ్యావుల దేవయ్య, మాజీ వార్డు సభ్యులు పందిర్ల శ్రీనివాస్, స్థానిక ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పుల్లయ్యగారి తిరుపతిగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రపు రాములు, పెద్దమల మల్లేషంలు కూలిన కాంగ్రెస్ గద్దెను పరిశీలించారు. గద్దెను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోలీసులను కోరుతున్నారు.

# గన్నేరువరం అభివృద్ధిపై కాంగ్రెస్ నిలదీత

◆ "పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో శూన్యం, అభివృద్ధి మా ఘనతే!"

◆అడ్డుకున్నా వెనకడుగు వేయలేదు



గన్నేరువరం, ఆగస్టు 20 (జనంసాక్షి):

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుండ్లపల్లి నుండి పుత్తూరు వరకు డబుల్ రోడ్డు కోసం తాము పాదయాత్ర చేస్తే.. బీఆర్ఎస్ పాలకులు పర్మిషన్లు ఇవ్వకుండా అడ్డుకున్నారని, కోర్టు అనుమతితోనే పాదయాత్రను విజయవంతం చేశామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ స్పష్టం చేశారు.? పదేళ్లలో చేసిందేమిటి?: దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు రోడ్ల నిర్మాణం గురించి మాట్లాడే నైతిక హక్కు కోల్పోయారని, ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ?కాంగ్రెస్ హయాంలోనే వేగవంతమైన అభివృద్ధి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే గన్నేరువరం మండలం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. నిధులు మంజూరు - ప్రారంభానికి సిద్ధం: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవతో ఎమ్మార్వో, ఎంపీడీవో నూతన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని , త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రి కూడా ప్రజలకు అందుబాటులోకి రానుందని వెల్లడించారు. ?త్వరలోనే డబుల్ రోడ్డు పూర్తి: రాబోయే రెండు మూడు నెలల్లోనే గుండ్లపల్లి - పుత్తూరు డబుల్ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తామని హామీనిచ్చారు. ?ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కటకం తిరుపతి,చొక్కారావుపల్లె సర్పంచ్ అరకొంతం గోపాల్ రెడ్డి, ఖాసీంపేట సర్పంచ్ కర్నే చంద్రయ్య, చీమలకుంటపల్లి సర్పంచ్ జంగిటి ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చిట్యాల అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మెర రవీందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్, మండల నాయకులు మార్గం మల్లేశం, చాకలివానిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కూన చంద్రశేఖర్, నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర మల్లేశం గౌడ్, బద్దం సంపత్ రెడ్డి, కళ్లెం మల్లారెడ్డి,దొగ్గల ప్రదీప్, కూన రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి

# సహకార సంఘం కృషి

### సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కులను పంపిణీ చేశారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి తన చేతుల మీదుగా 10 మంది రైతులకు మొత్తం రూ. 62,80,000 లక్షల విలువైన దీర్ఘకాలిక రుణాల చెక్కులను అందజేశారు. ఈ రుణాలు పొందిన ఎల్లారెడ్డిపేటకు చెందిన 3 మంది రైతులు, నారాయణపూర్‌కు చెందిన ఒక రైతు, బొప్పాపూర్‌కు చెందిన 2 మంది రైతులు, పదిరకు చెందిన ఒక రైతు, బండలింగంపల్లికి చెందిన ఇద్దరు రైతులు, సింగారానికి చెందిన ఒక రైతు లబ్ధి పొందారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు రైతుల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడేలా దీర్ఘకాలిక రుణాలను పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందిస్తున్న తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో కూడా అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. డైరీ, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, బోరు మోటర్లు, పైప్‌లైన్లు, భూమి అభివృద్ధి, కర్షకమిత్ర, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు తదితర అవసరాల కోసం సహకార సంఘాల ద్వారా అందించే దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు కనకట్ల సుధాకర్, గండ్ర ప్రభాకర్‌రావు, రైతులు దొమ్మాటి లక్ష్మి– దేవయ్య, బందారపు భానుచందర్, బాధ రాజయ్య, ద్యాగాల లక్ష్మి, లంబ పర్వతాలు, సంఘ సెక్రటరీ అజయ్ కుమార్, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేద యువతి వివాహానికి కానుక

**- అందజేసిన ధర్మారం ముదిరాజ్ యువజన సంఘం:**

కోనరావుపేట(జనంసాక్షి):

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని రజక కుటుంబానికి చెందిన నేరెళ్ల జమునకు పెళ్లి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్‌ను ధర్మారం ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు అందజేశారు.తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి పేదరికంలో ఉన్న యువతి పెళ్లికి సహాయం చేశారు . మున్ముందు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేస్తాం అని సంఘ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు సురేష్,ధర్మారం గ్రామ అధ్యక్షుడు పడిగె విజయ్, వెంకటేష్,అభిషేక్ ,రమణ,మహేష్,ప్రశాంత్ మరియు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు .



చిగురుమామిడి మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు మండల అధ్యక్షుడు అందె సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో దేశ 6వ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు.

## శిలాఫలకాలపై పేర్లు లేకపోవడంపై నిరసన



శంకరపట్నం ఆగస్టు 20 జనం సాక్షి

శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్న అభివృద్ధి కార్యక్రమాల సమావేశంలో స్థానిక ఉపసర్పంచ్, వార్డు సభ్యులు హాజరు కాకుండా నిరసన తెలిపారు. శిలాఫలకాలపై ఉపసర్పంచ్, స్థానిక వార్డు సభ్యుల పేర్లు పొందుపరచక పోవడాన్ని నిరసిస్తూ కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు వారు తెలిపారు. ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్‌కుమార్‌తో పాటు వార్డు సభ్యులు గోడిశాల విజయ, కల్లూరి పోచయ్య, బొజ్జ సుధాకర్, గొలిపెల్లి శ్రీనివాస్, అన్నారపు సరోజన, పంజాల సంపత్‌గౌడ్ లు కార్యక్రమానికి హాజరుకాకుండా నిరసన వ్యక్తం చేశారు.అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, గ్రామాభివృద్ధి కోసం చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నామని వారు స్పష్టం చేశారు. మహిళా సంఘాల కోసం వీవో భవనాల నిర్మాణానికి భూమిపూజ జరగడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పల్లె దవాఖాన ఏర్పాటు వంటి కార్యక్రమాలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రజలతో కలిసి పనిచేసే ప్రజాప్రతినిధుల పేర్లను శిలాఫలకాలపై పొందుపరచకపోవడం తమను బాధించిందన్నారు. ఇకపై అధికారులు ప్రజాప్రతినిధుల పట్ల గౌరవం, సమన్వయం పాటించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ నిరసన అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రజాప్రతినిధుల గౌరవం, హక్కుల పరిరక్షణ కోసమేనని పేర్కొన్నారు.

## మెటాఫండ్ పేరుతో పెట్టుబడుల మోసం

## ఇద్దరు నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ఆగస్టు 20 ( జనంసాక్షి) :

కరీంనగర్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెటాఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మించి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసిన కేసులో దాసరి రమేష్ (50), దాసరి అఖిల్ రాజ్ (31) పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితులు కర్నూగడ్డకు చెందిన నక్క రాజేశ్వరరావును పరిచయం ద్వారా నమ్మించి, మెటాఫండ్‌లో పెట్టుబడి పెడితే ప్రతిరోజూ లాభం వస్తుందని, పది నెలల్లో పెట్టుబడి మూడు రెట్లు అవుతుందని చెప్పి మోసానికి పాల్పడ్డారు. వారి మాటలు నమ్మిన రాజేశ్వరరావు, అతని భార్య వివిధ బ్యాంకు లావాదేవీల ద్వారా మొత్తం రూ.40.29 లక్షలు నిందితులకు అందజేశారు.బాధితుడి నమ్మకాన్ని పెంచేందుకు నిందితులు అతని మొబైల్‌లో నకిలీ మెటఫండ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి, నకిలీ ఇన్వెస్టర్ ఐడీ సృష్టించి, పెట్టుబడి మొత్తం డాలర్ల రూపంలో పెరుగుతున్నట్లు చూపించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మెటాఫండ్ కార్యకలాపాలకు ఉపయోగించినట్లు భావిస్తున్న రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.ప్రజలు అధిక లాభాలు, తక్కువ కాలంలో పెట్టుబడి అనేక రెట్లు అవుతుందని చెప్పే అనధికారిక ఆన్‌లైన్ పెట్టుబడి యాప్‌లు, స్కీములు మరియు వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పూర్తి వివరాలు పరిశీలించిన తరువాత మాత్రమే పెట్టుబడులు పెట్టాలని పోలీసులు సూచించారు.

## రాజీవ్‌గాంధీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే మక్కాన్..



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నగరపాలక సంస్థ పరిధి జీఎం ఆఫీస్ వద్ద ఉన్న మాజీ ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ సాంకేతిక విప్లవానికి నాంది పలికారన్నారు. ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేసి,భారతదేశాన్ని ప్రపంచంలో బలీయమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేశారన్నారు. రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 23న ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు..

### - అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దుర్గయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు ఈ నెల 23న నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డి.దుర్గయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలు మానకొండూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (గురుకుల) దేవంపల్లిలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు దుర్గయ్య పేర్కొన్నారు. సబ్ జూనియర్స్ (బాలబాలికలు)కు ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ పోటీలకు 02.01.2011 పుట్టిన రోజు నుంచి అర్హులని ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్‌కార్డు ఒరిజినల్, జిరాక్స్ కాపీలను వెంట తీసుకొని రావాలని ఆయన సూచించారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు మూడు రోజులు (28 నుంచి 30 వరకు) హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని డి.దుర్గయ్య తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నం.9885595596, 9505622706లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## సుల్తానాబాద్ మండలంలో ఆయిల్‌పామ్ తోటల సందర్శన



**సుల్తానాబాద్,ఆగస్టు 20(జనంసాక్షి) :** మండలంలోని వివిధ ఆయిల్‌పామ్ తోటలను జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించి, తోటల్లో పామ్ ఆయిల్ వీవిల్,పురుగు ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొంతకుంటపల్లి గ్రామానికి చెందిన రైతు పోలాడి శ్రీరంగారావు ఆయిల్‌పామ్ తోటను సందర్శించి, తోటలో పామ్ ఆయిల్ వీవిల్ పురుగు ఉధృతి, పంట పరిస్థితి,తోట నిర్వహణ విధానాలను పరిశీలించారు. పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగును చేపట్టి దీర్ఘకాలంలో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగులో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా మంచి దిగుబడులు, అధిక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా,ఒంటరి మహిళా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు ఉద్యానశాఖ అందిస్తున్న ప్రోత్సాహకాలకు అదనంగా జిల్లా యంత్రాంగం ద్వారా కూడా ప్రోత్సాహక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విస్తృతంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులు ప్రతి నెలా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్.మహేష్,టీఈసీఐఎల్ సీఈవో,కేశ్ కల్యాణ్‌కర్,ఫీల్డ్ సిబ్బంది శ్రీధర్,అభిలాష్,తో పాటు సర్పంచ్,శ్రీ రంగారావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## దాసరి ఉష పరామర్శ

**ఎలిగేడు,ఆగస్టు 20(జనంసాక్షి) :** మండలంలోని,ధూళికట్ట గ్రామానికి చెందిన ఈరుగురాళ్ల రాజయ్య మరణించగా,విషయం తెలిసిన బిఆర్ఎస్ నాయకురాలు బీసీ జెఏసి చైర్మన్ దాసరి ఉష,వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## చిన్నారుల విద్యా ప్రగతిపై ఆరాతీసిన మనాలి ఠాకూర్..

### - విద్య..పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం..

### - మనాలి ఠాకూర్..




**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ గురువారం గంగానగర్‌లోని ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులతో మనాలి ఠాకూర్ ఆప్యాయంగా ముచ్చటించారు. చదువులు, విద్యా ప్రగతి గురించి ఆరాతీశారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాలు,ఎదురవుతున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు,ఉపాధ్యాయులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆ సమస్యలను ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మనాలి ఠాకూర్ తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణపై చిన్నారులకు అవగాహన కల్పించారు. విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల కూడా విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## కార్మిక హక్కుల చట్టాల రక్షణకై సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేనశంకర్ పిలుపు




**సుల్తానాబాద్,ఆగస్టు 20(జనంసాక్షి) :** జిల్లా ఏఐటీయూసీ నాలుగవ మహాసభ కార్యక్రమ సందర్భంగా,సుల్తానాబాద్ ఐబి గెస్ట్ హౌస్ నుండి భారీ కార్మిక ప్రదర్శన గురువారం,బయలుదేరి యశోద నరహరి ఫంక్షన్ హాల్ వరకు సాగింది. అనంతరం అమరవీరులను స్మరిస్తూ ఎర్రజెండాను ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్ బాలరాజు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు అధ్యక్ష వర్గముగా కామ్రేడ్ వైవి రావు. కామ్రేడ్ పూసల రమేష్ వ్యవహరించగా,ముఖ్య అతిథులుగా హాజరైన కలవేన శంకర్,కామ్రేడ్ బాలరాజు మాట్లాడుతూ కార్మిక ఉద్యోగ హక్కుల రక్షణకై చట్టాల అమలుకై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని దుయ్యబట్టారు. ఏఐటీయూసీ దేశంలో అనేక పోరాటాలు అనేక త్యాగాలు అనేక హక్కులు చట్టబద్ధహక్కులు సంక్షేమ సౌకర్యాలు సాధించిపెట్టిన ఘనత ఏఐటియుసిదే నన్నారు ప్రభుత్వాలు మారిన కార్మికుల బ్రతుకులు మారడం లేదని పోరాడితే కానీ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఉద్యోగ భద్రత ఉపాధి హక్కుల సంక్షేమ సౌకర్యాలకై సమరసీల పోరాటాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుపతల పెట్టామని దీనికి అన్ని సంఘాల్ని ఐక్యం చేసి ఐక్య పోరాటం చేస్తామని కార్మికులు ఐక్యంగా సమరసిల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా రిపోర్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కదారి సునీల్ ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపారు. ఈ సభలో ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ మెంబర్ మారగోని ప్రవీణ్ కుమార్,సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,గౌతమ్ గోవర్ధన్, రామగుండం సిపిఐ కార్పొరేటర్ మార్వాపూర్ సూర్య,అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్.నాంసాని శంకర్ రెడ్డి,పాక లక్ష్మణ్,కే రాజరత్నం,ఎం ఆర్ సి రెడ్డి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి యజ్జ రాజయ్య,బృందం విప్లవ అమరుల పాటలు ఆలపించారు.

## ఆదర్శంగా నిలుస్తున్న భారత్ గ్యాస్,టిఫిన్ సెంటర్

### - నెల నెల దివ్యాంగులకు అన్నప్రసాద వితరణ

**సుల్తానాబాద్,ఆగస్టు 20(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు భారత్ టిఫిన్ సెంటర్ ప్రొప్రైటర్ సతీష్ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత కొంతకాలంగా పట్టణంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ప్రతి నెల నెల అన్నదాన వితరణ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందులో భాగంగానే గురువారం దివ్యాంగుల పునరావాస కేంద్రానికి అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ గ్యాస్ ఏజెన్సీ భారత్ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు సతీష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- నిరుద్యోగుల హామీలు నెరవేర్చాలి
- కల్లెపల్లి అశోక్ సి పి ఎం జిల్లా నాయకులు
- కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా




పెద్దపల్లి,ఆగస్టు 20(జనంసాక్షి) :
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చాయని, ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి గ్రూప్ 1, గ్రూప్-2, గ్రూప్-3, డి ఎస్ సి, పోలీస్ తదితర ఉద్యోగ నియామకాలను నిర్ణీత కాలపట్టిక ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ భృతి అమలు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్లలో జాప్యం కారణంగా వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థులకు ప్రత్యేక వయోపరిమితి సడలింపు కల్పించాలని కోరారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతి సంవత్సరం ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రైల్వేలు, బ్యాంకులు, పోస్టల్, రక్షణ రంగం, కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ నియామక పరీక్షల్లో పేపర్ లీకేజీలు, అవకతవకలను అరికట్టి నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని అశోక్ కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయా లని డిమాండ్ చేశారు.అనంతరం నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వాల హామీల అమలుకు సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో మరింత విస్తృతమైన ఉద్యమాలు చేపడతామని కల్లెపల్లి అశోక్ హెచ్చరించారు.ధర్నా కార్యక్రమంలో సిపెల్లి రవీందర్,జి జ్యోతి,జిల్లాల ప్రశాంత్,మొదంపల్లి శ్రావణ్,ఆర్ల సందీప్,శ్రీనివాస్ రెడ్డి,కుమ్మరి నవీన్,ఆదికృష్ణ బర్లా రాకేష్,నూరజ్,రాహుల్,లక్ష్మణ్,మారుతీ, అభిలాష్‌లున్నారు.



## పిల్లల రక్షణ పై అవగాహన సదస్సు

**సుల్తానాబాద్,ఆగస్టు 20(జనంసాక్షి) :**
మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, శాస్త్రి నగర్ లోని ఎర్త్ ఫౌండేషన్ ట్రైనింగ్ సెంటర్లో పిల్లల రక్షణ సంరక్షణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలు స్కూల్ కి వెళ్లి వచ్చిన తర్వాత పిల్లలతో స్కూల్ విషయాలు రోజు మాట్లాడాలని, పిల్లలని మొబైల్ ఫోన్ కి సోషల్ మీడియా ఆప్స్ కి దూరంగా ఉంచాలని,బాల్య వివాహాలు జరిపించకూడదని దీనివల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. బాలలచే బిక్షాటన చేపించడం నేరమని ఇలాంటివి ఎక్కడైనా చూస్తే 1098 కి సమాచారం అందించాలని సూచించారు. పిల్లల చట్టాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి బాలల పరి రక్షణ విభాగపు అధికారులు,లీగల్ ఆఫీసర్ రజిత సోషల్ వర్కర్ శ్యామల,ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల,ట్రైనింగ్ సెంటర్ ఇన్చార్జ్ బుచ్చిబాబు,సీనియర్ కోఆర్డినేటర్ రాజు,లతా,శ్రీనివాస్, శ్రీధర్,అరుణ,సంధ్య మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు..

**గంభీరావుపేట, ఆగస్టు 20, జనంసాక్షి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు రాజీవ్‌గాంధీ విశేష కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల బాలలక్ష్మి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మల్యాల రాజ్‌వీర్, వార్డు సభ్యులు అక్కపెల్లి లత, బాలయ్య, మార్కెట్ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, రాజు గౌడ్, దేశెట్టి శేఖర్, గౌరీశంకర్, గోపయ్య గారి లక్ష్మీనారాయణ, లక్కం బాబు, నరేష్ వర్మ, బరిగెల సురేష్ తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**రుద్రంగి ఆగస్టు 20 (జనం సాక్షి)**



రుద్రంగి మండల కేంద్రంలోని ఇందిరా చౌక్ లో గురువారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నర్సయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గంగ నర్సయ్య మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాల్లో రాజీవ్ గాంధీ గట్టి పునాదులు వేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య,ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్,ఆత్మ కమిటీ డైరెక్టర్ కట్కూరి దాసు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తర్రె లింగం, వార్డు సభ్యులు శీలం స్వాతి-మీనయ్య, పూన్నూరు శ్రీనివాస్, పుట్కపు భవాని-మహిపాల్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కేసిరెడ్డి నర్సారెడ్డి, పల్లి గంగాధర్, కొమిరి శంకర్, పిడుగు లచ్చిరెడ్డి, ఎర్రం రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.



**స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు**

పెద్దపల్లి,ఆగస్టు 20(జనంసాక్షి) :
స్వర్గీయ మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భూత గడ్డ సంపత్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,నూగిల మల్లయ్య మాజీ ఎంపీపీ సారయ్య గౌడ,బొడ్డుపల్లి శ్రీనివాస్,కౌన్సిలర్ ఉండ సరస్వతి, కొమ్ము సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,రాజు, తో పాటు పలు కౌన్సిలర్లులు పాల్గొన్నారు మరియు పట్టణ, మండలం అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**బోయినపల్లి, ఆగస్టు 20 (జనం సాక్షి)**
మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను బోయినపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్‌గాంధీకి నివాళులర్పించారు.తడగొండ చౌరస్తాలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో సాంకేతిక, కంప్యూటర్ విప్లవానికి రాజీవ్‌గాంధీ నాంది పలికారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రమణరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్, ఏఎంసీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్,వైస్ చైర్మన్ వినోద్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్‌గౌడ్, ఏనుగుల కనుకయ్య, జంగా అంజయ్య, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**- ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి,ఆగస్టు 20(జనంసాక్షి) :
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించారు.గురువారం స్థానిక నందన గార్డెన్ లో ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, రెడ్ క్రాస్ సొసైటీ వారికి 85 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలాలు, పట్టణాలలో జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు చేసుకున్నామని అన్నారు.పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేసిన ఫోటోగ్రాఫర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.అనంతరం ఫోటోగ్రఫీ వృత్తిలో ఉంటూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్లను, సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్,అరుణ్,రాజు,మంచిర్యాల జిల్లా నాయకులు సురేష్,సాగర్,సుధాకర్,పెద్దపల్లి జిల్లాలోని పట్టణ,మండల అసోసియేషన్ ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి లతో



పాటు 200మంది ఫోటో,వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.





## భూషణరావుపేట స్కూల్ ని బాలల హక్కుల కమిషనర్ "చందన"సందర్శన

### గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల చేర్పించాలి అని సూచించారు

**కథలాపూర్ ఆగస్టు 20 (జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ శ్రీమతి మరిపల్లి చందన సందర్శించడం జరిగింది.విద్యార్థులతో సమావేశమై విద్యార్థుల పరిరక్షణకు సంబంధించి పలు విషయాలను గురించి తెలుసుకొని సూచనలు చేయడం జరిగింది గ్రామంలోని ప్రతి ఒక విద్యార్థి ప్రైవేట్ పాఠశాల కు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని సూచించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాలలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నరేష్ వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్చినందున కమిషనర్ మరియు వి డి ఈ ఓ.రాము సన్మానించడం జరిగింది కమిషనర్ వారు గతంలో భూషణరావుపేట పాఠశాలలోనే కొద్ది రోజులు చదువుకోవడం మరియు వారి యొక్క తండ్రి ప్రధాన ఉపాధ్యాయుడు మరిపెల్లి అంతయ్య ఇదే పాఠశాలలో ఎందరో విద్యార్థులకు విద్యను అందించడం జరిగింది వారి కుమార్తె కావడం చెప్పుకోదగిన విషయం ఇట్టి సందర్శన కార్యక్రమంలో డిఇఓ రాము ఎం ఈ ఓ.శ్రీనివాస్ మరియు మండల అధికారులు గ్రామ సర్పంచి బద్ధం మహేందర్ రెడ్డి ఉపసర్పంచి గంగ పోచయ్య వార్డ్ మెంబర్లు అరుణ్ ప్రశాంత్ నాగరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ప్రాథమిక పాఠశాలలోనూ కంప్యూటర్ విద్య

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 20 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండలంలోని పెద్ద కొడప్గల్, కాటేపల్లి, కాస్లాబాద్ గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లు త్వరలో ప్రారంభం అవుతున్నట్లు ఎంఈఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ బోధన అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ప్రతీ పాఠశాలకు 5 కంప్యూటర్లు, సామాగ్రి వచ్చినట్లు తెలిపారు. త్వరలో ఇంటర్నెట్ కనెక్షన్ రానుందని, బోధకులను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకే పెద్ద కొడప్గల్, కాటేపల్లి గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ విద్య నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



## జయంతి ఉత్సవాలకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు ఆహ్వానం

**కమాన్ పూర్, ఆగస్టు 20, ( జనంసాక్షి ) :**

పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు ప్రసిద్ధ శ్రీ ఆదివారా స్వామి దేవస్థానంలో శ్రావణ మాసంలో 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు వివిధ పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల ఆహ్వాన పత్రికను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుప్రియ కు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ , ఈఓ కాంత రెడ్డి లు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## శిశుమందిర్ ఆచార్యులతో పథకమూరి శ్రీనివాసరావు సమావేశం



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 20, ( జనం సాక్షి)**

స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో కరీంనగర్ సంకులం పరిధిలో శిక్షణ పూర్తి చేసుకున్న ఆచార్యులతో ప్రాంత సంఘటనా కార్యదర్శి పథకమూరి శ్రీనివాసరావు సమావేశమై మార్గదర్శనం చేశారు. అనంతరం కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రబంధకారిణి సభ్యులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించి సూచనలు చేశారు.తదనంతరం జిల్లా, విభాగ్ కార్యకారిణి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాంత సహ శైక్షణిక ప్రముఖ్ కడార్ల కుమార్, విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు, కార్యదర్శి మేచినేని దేవేందర్‌రావు, శైక్షణిక ప్రముఖ్ కాటం రవీందర్, ఆయా పాఠశాలల ప్రధానాచార్యులు, కరీంనగర్ పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, అప్పిడి వకుళాదేవి, కొత్తూరి ముకుందం, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

## నిరాదరణకు గురైన వృద్ధ దంపతులు..

### విచారణ చేపట్టిన జిల్లా సంక్షేమ అధికారి

**రామడుగు(జనంసాక్షి):**

కుమారులు పట్టించుకోకపోవడంతో దీన స్థితిలో ఉన్న వృద్ధ దంపతులను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చెరదీసి కరీంనగర్ జిల్లాలోని వెలిచాల గ్రామంలో ఉన్న స్పందన వృద్ధాశ్రమంలో చేర్పించారని ఓ చానల్లో వచ్చిన కథనంపై మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ అధికారులు స్పందించారు.జిల్లాకేంద్రంలోని కిసాన్ నగర్‌కు చెందిన వృద్ధ దంపతులు గన్నులక్ష్మి-మోహన్ దీన స్థితిపై మీడియా లో వచ్చిన కథనానికి జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు &వయోవృద్ధుల శాఖ అధికారులు స్పందించారు.కిసాన్ నగర్ కు చెందిన వృద్ధ దంపతులు గన్నులక్ష్మి-మోహన్ కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. చాలా కాలం చిన్న కుమార్తె వద్ద ఉండగా.. ఇటీవల అనారోగ్యానికి గురవడంతో మంథని లో ఉన్న చిన్న కుమారుడు వద్దకు వెళ్లారు. అక్కడ నెల రోజుల చికిత్స పొందారు. చిన్న కుమారుడు వృద్ధ దంపతులను ఆటో లో కరీంనగర్ పంపించాడు. ఇక్కడ ఎవరూ పట్టించుకోక పోవడంతో ఆటో డ్రైవర్ వీరిని జీజీహెచ్‌లో వదిలి వెళ్ళాడు. వరండాలో వర్షంలో వీరిని చూసి చలించిన స్థానికులు మీడియాకు సమాచారం ఇచ్చారు. స్థానికంగా ఉన్న వారి పెద్దకుమారుడిని ఆసుపత్రికి రప్పించగా.. తాను అద్దె ఇంట్లో ఉంటున్నానని.. తల్లిదండ్రులను పోషించే శక్తి లేదని చేతులెత్తేశాడు. తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం అనుసరించి పూర్తి విచారణ జరిపి తదుపరి చర్య తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తెలిపారు.

## వకీల్‌పల్లి మైన్‌లో నూతన పిట్ కమిటీ ఎన్నిక

**8వ కాలనీ (జనంసాక్షి)ఆగస్టు 20:**





వకీల్‌పల్లి మైన్‌లో ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ బొంత రాజు ఆధ్వర్యంలో, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడి మహేందర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-2 బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు, సహాయ కార్యదర్శులు శాంసన్, రవికుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సింగరేణిలో నెలకొన్న పరిస్థితులతో పాటు వకీల్‌పల్లి మైన్‌లోని కార్మికుల సమస్యలపై చర్చించారు. సింగరేణి సమస్యలపై సమ్మె నోటీసుకు సంబంధించి యాజమాన్యంతో చర్చలు కొనసాగుతున్నాయని, సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రాకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు సిద్ధంగా ఉన్నామని నాయకులు తెలిపారు.అనంతరం వకీల్‌పల్లి మైన్ పిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిట్ కార్యదర్శిగా కూరాకుల మహేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులుగా రోహిత్ రెడ్డి, నితీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్యామ్, ఆర్/డి సెక్రటరీగా ప్రమోద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడి మహేందర్, మాజీ పిట్ సెక్రటరీ బొంత రాజు, మైన్స్ కమిటీ సభ్యులు అజయ్, మోహన్, సురేష్, సేఫ్టీ కమిటీ సభ్యులు ఉప్పు శ్రీను, శ్రీశైలం, అభినవ్, నవీన్, నాయకులు రాకేష్, నాగరాజు, సాయి, రాజేష్, నితిన్, అర్జున్‌తో పాటు అధిక సంఖ్యలో డెలిగేట్లు పాల్గొన్నారు.రాబోయే రోజుల్లో మైన్‌లో కార్మికులకు ఎదురయ్యే ప్రతి సమస్యపై నూతన కమిటీ ముందుండి పోరాడి పరిష్కారానికి కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.

## రామగుండం అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం..

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న ప్రజలకు వైయస్సార్ పట్టాల మంజూరు, అలాగే రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించి సమీక్షించారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు, భూ సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చర్చించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ,, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, సింగరేణి జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్,ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కరీంనగర్ సర్కిల్‌లో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పర్యటన

### పలు అభివృద్ధి పనుల పరిశీలన.. నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశాలు

కరీంనగర్ టౌన్, ఆగస్టు 20 ( జనం సాక్షి) టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, ఐఏఎస్ గురువారం కరీంనగర్ సర్కిల్‌లో పర్యటించి పలు విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా కొత్తగా నిర్మించనున్న హుజురాబాద్ డివిజన్ కార్యాలయాన్ని పరిశీలించిన సీఎండీ, అవసరమైన అనుమతులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ చౌక్‌లో నిర్మాణంలో ఉన్న నూతన ఇండోర్ సబ్‌స్టేషన్ పనులను పరిశీలించి, ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రతా నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. తదుపరి వాటర్ వర్క్స్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న సౌర విద్యుత్ ప్లాంట్ పనులను పరిశీలించిన



ఆయన, మిగిలిన పనులను వేగవంతం చేసి నాలుగు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పునరుత్పాదక ఇంధన వనరులను విస్తృతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ వేగం, నాణ్యత, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పర్యటనలో కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ (ఆపరేషన్స్) రవీందర్, డీఈ రాజం, డీఈ/కన్స్ట్రక్షన్ చంద్రమౌళి, ఈఈ సివిల్ శ్రీనివాస్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.